0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 281 విశాఖపట్నం, 25 ఆగస్టు 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

రేషన్లు, పెన్షన్లు, ఇతర పథకాలపై జగన్ మరో శుభవార్త

తాడేపల్లి: ఏపీలో భారీ ఎత్తున సంక్షేమం అమలు చేస్తున్న వైఎస్ జగన్ సర్కార్ ఇవాళ మరికొందరు లబ్ధిదారులకు శుభవార్త చెప్పింది. ఇప్పటివరకూ సంక్షేమ పథకాలు అందుకుంటున్న వారితో పాటు ఏదైనా కారణంతో గతంలో పథకాలు తొలగించిన అర్హులైన లబ్ధిదారులకు పథకాల లబ్ధిని అందించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా గత ఎనిమిది నెలల కాలంలో వివిధ పథకాల లబ్ధిని కోల్పోయిన అర్హులైన లబ్ధి దారులకు సీఎం జగన్ ఇవాళ నిధులు విడుదల చేశారు.

గతేడాది డిసెంబర్ నుంచి ఈ ఏడాది జూలై నెల వరకూ అంటే ఎనిమిది నెలల పాటు పెన్షన్లతో పాటు వివిధ పథకాల కింద రావాల్సిన మొత్తాలు అర్హులై ఉండి కూడా ఏదైనా కారణంతో కోల్పోయిన వారికి మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిన ప్రభుత్వం.. ఇవాళ వాటికి నిధులు విడుదల చేసింది. సీఎం జగన్ క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి, ఈ నిధులు రూ.216.34 కోట్లను సదరు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు.

మరోవైపు రాష్ట్రంలో ఇలా వివిధ పథకాల లబ్ధిని కోల్పోయి ఆ తర్వాత అర్హత సాధించిన 1.49 లక్షల మందికి పెన్షన్లు, 4327 మందికి ఆరోగ్యశ్రీ కార్డులు, 2 లక్షల మందికి రేషన్ కార్డులు, 12 వేల మందికి ఇళ్ల పట్టాలను సీఎం జగన్ అందించారు. ఈ నేపథ్యంలో సంక్షేమ పథకాల అమలుపై సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కులం,మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, పీటీలోనూ ఏదైనా

(మిగతా 2లో)

అష్టైశ్వర్యాలు ఇచ్చే వరలక్ష్మీ వ్రతం

వ్రతానికి ఆదిదేవత లక్ష్మీదేవి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): అష్టైశ్వర్యాలకు, సిరిసంపదలకు మూల మైన విష్ణుపత్నిని ప్రత్యేకంగా శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం పూజించే సంప్రదా యం కొనసాగుతోంది. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందుగా వచ్చే శుక్రవారం అమ్మవారిని వరలక్ష్మి రూపంలో కొలుచుకుంటారు. అనివార్య కారణా లతో ఆ రోజున కుదరకపోతే మాసంలోని ఇతర శుక్రవారాలలో ఈ వ్రతాన్ని ఆచరిం చవచ్చని పండితులు చెబుతున్నారు. కులాలకు అతీతంగా ఎలాంటి అడంబరము అవసరం ఆర్భాటాలు లేకుండా చేసుకునే ఈ వ్రతంలో అమ్మవారు తప్పక ప్రసన్నులవుతారని హిందు వుల నమ్మకం. వరలక్ష్మి వ్రతానికి ముందు రోజుగానే ఇంటిని, పూజగదిని శుభ్రం చేసు కోవాలి. ఇంటి గుమ్మాలకు పసుపు కుంకుమ లను రాసుకోవాలి. ఇక పూజ జరిగే రోజున ఉదయాన్నే నిద్రలేచి తలస్నానం చేసి, ఇంటిని మామిడి తోరణాలతో అలంకరించాలి. లక్ష్మీదేవిని ఈశాన్య దిక్కున పూజిస్తే శుభం. కాబట్టి ఇంటి ఈశాన్య భాగంలో ముగ్గులు వేసి పూజకు స్థలాన్ని సిద్ధం చేయాలి. ఆ ముగ్గుల మీద పసుపు, ముగ్గ బొట్లు పెట్టిన పీటని ఉంచాలి. దానిపై కొత్త తెల్లటి వస్త్రాన్ని పరిచి బియ్యం పోసి, కలశాన్ని ప్రతిష్టించాలి. కలశపు చెంబుకి పసుపు కుంకుమ అద్ది, దానిపై కొబ్బరికాయను ఉంచాలి. పసుపు ముద్దతో అమ్మవారి మోహాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తే మరింత మంచిది. కొబ్బరికాయతో పాటుగా కలశంపై మామిడి ఆకులను ఉంచడమూ శుభసూచకమే. అమ్మవారిని అష్టోత్తర శతనామావళితో పూజించిన తర్వాత తోరగ్రంధిపూజ చేస్తారు. ఇందు కోసం మూడు లేదా అయిదు తోరాలను సిద్ధం చేసుకోవాలి. ఈ తోరాల కోసం దారాలకు పసుపు రాస్తూ, తోరపూజలోని ఒక్కో మంత్రం చదువుతూ ఒక్కో ముడి చొప్పున తొమ్మిది ముడులు వేయాలి. వాటి మధ్యలో కుంకుమ బొట్లు పెడుతూ, అలా కుంకుమ బొట్లు పెట్టిన చోట పూలను ముడివేయాలి. ఇక పూజ సమయంలో అమ్మవారికి ఇష్టమైన ద్రవ్యాలు. అవు నెయ్యి అంటే చాలా ఇష్టమట. అందుకని పూజలో అవునేతితో చేసిన దీపం వెలిగిస్తే మంచిది. అలాగే ఆవుపాలతో చేసిన పరమాన్నం కానీ పాయసం కానీ నివేదిస్తే అమ్మవారు ప్రసన్నులవు తారు. వీటితో పాటుగా మన శక్తి కొలదీ తీపి పదార్థాలను అమ్మవారికి నివేదించవచ్చు. కొబ్బరికాయ అన్నా, అరటి పండన్నా కూడా లక్ష్మీదేవికి ప్రీతికరం.

(మిగతా 2లో)

రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ప్రగతి పథంలో ముందుకు సాగుతోంది

అనకాపల్లి, (విశాఖ సమాచారం): రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుండగా ఓర్వలేని విపక్ష పార్టీల నేతలు రాష్ట్రం అధోగతిపాలైందని దివాలా తీసిందని అని విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. గురువారం స్థానిక విజయ రెసిడెన్సీలో వై వి సుబ్బారెడ్డి విలేకరులతో

(మిగతా 2లో)

స్థాయి సంఘం సమావేశంలో అన్ని అంశాలు ఆమోదం

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం గురువారం స్థాండింగ్ కమిటీ చైర్పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయి సంఘ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం అజెండాలో 30 అంశాల తో పాటు 3 టేబుల్ అజెండాలను పొందుపరిచారని, అందు అన్ని అంశాలు సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారని చైర్పర్సన్ తెలిపారు. ఇంజనీర్ విభాగానికి సంబంధించి సుమారు రూ.333.51 లక్షల పనులకు, ప్రజారోగ్య

(మిగతా 2లో)

తెలుగు రాష్ట్రాలకు అలర్ట్.. ఐదు రోజులపాటు భారీ వర్షాలు

వాతావరణ శాఖ మళ్లీ తెలుగు రాష్ట్రాలకు రెయిన్ అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో మరో అల్పపీడన అల్పపీడనం ఏర్పడినట్లు వాతావర ణశాఖ పేర్కొంది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. వచ్చే ఐదు రోజుల పాటు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు ఉరుములు, మెరుపులతో కురిసే అవకాశముందని పేర్కొంది. ఈ మేరు ఇరు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకు ఎల్లో, గ్రీన్ అలర్ట్ జారీ చేసింది.

ఉత్తర-దక్షిణ ద్రోణి, దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి అంతర్గత తమిళనాడు మీదుగా కొమొరిన్ ప్రాంతం వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో వ్యాపించి ఉన్నది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, యానంలో దిగువ ట్రోపో ఆవరణములో పశ్చిమ గాలులు పీస్తున్నాయని.. దీంతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్ నగ.. మేడ్చల్, నల్లగొండ, రంగారెడ్డి, సూర్యాపేట, జనగామ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, భువనగిరి జిల్లాల్లో వర్షాలు కురుస్తా యని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు వాతావరణ శాఖ అధికారులు ఎల్లో, గ్రీన్ అలర్ట్ను జారీ చేశారు. వీటితోపాటు.. అన్ని ప్రాంతాల్లో కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.

అంధ్రప్రదేశ్లోని పలు జిల్లాల్లో కూడా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. నెల్లూరు, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఏలూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటనలో తెలిపింది.

(మిగతా 2లో)

మారెండు పార్టీలు మిత్ర పక్షాలే..

విజయవాడ, (విశాఖ సమాచారం): మూ రెండు పార్టీలు మిత్రపక్షాలే. ఆంధ్రప్రదేశ్ లో మేము కలిసే ఎన్నికలకు వెళ్తాం.. బీజేపీ నేతలు పదేపదే చెబుతున్న మాటలివి. జనసేనతో తమ పొత్తు కొనసాగుతుందని చెప్పుకొస్తున్నారు. భారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పురందేశ్వరి కూడా ఇదే విషయాన్ని చెప్పుకొస్తున్నారు. కానీ ఎక్కడా రెండు పార్టీల అధినేతలు కలిసింది లేదు. గతంలో సోము వీర్రాజు ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జనసేనతో గ్యాప్ ఎక్కువగానే ఉండేది.ఎక్కడ రెండు పార్టీలు కలిసి ఉద్యమాలు చేసిన దాఖలాలు కూడా లేవు. ప్రస్తుతం ఇరు పార్టీల అధ్యక్షులు కలవకపోయినా కొన్ని విషయాల్లో మాత్రం క్యాడర్ తో కలిసి పనిచేయాలని నిర్ణయానికి వచ్చాయి. మొదటి నుంచీ మిత్రపక్షం ప్రస్తావన బీజేపీ నేతలే తీసుకొస్తున్నారు. అయితే

(మిగతా 2లో)

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ జిల్లా పర్యటనలో స్వల్ప మార్పు

విజయనగరం: కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం శంకుస్థాపన చేసే నిమిత్తం ఆగస్టు 25న జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో స్వల్ప మార్పులు చేశారు. ముఖ్యమంత్రి జిల్లా నందర్శనకు సంబంధించి షెడ్యూలులో ఎలాంటి మార్పులు లేనప్పటికీ ముందుగా ప్రకటించిన విధంగా కాకుండా మెంటాడ మండలం చినమేడపల్లి వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు ముఖ్యమంత్రి హెలికాప్టర్లో చేరుకుంటారు. అక్కడే కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని, అక్కడి నుంచి హెలికాప్టర్లో మరడాం సభావేదిక వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్కు కేంద్ర మంత్రి

(మిగతా 2లో)

వైసీపీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంవీవీ సత్యనారాయణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): విశాఖ తూర్పు నియోజకవర్గ బాధ్యతలను ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు అప్పజెప్పనున్నట్లు సమాచారం. ఈ నెల 25వ తేదీన పార్టీ వర్గాలు ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనున్నాయని తెలిసింది.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎంవీవీ తూర్పు నియోజకవర్గం నుంచి వైఎస్సార్సీపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగేందుకు అధిష్ఠానం పచ్చజెండా ఊపినట్లు సమాచారం.

ఈ నేపథ్యంలో ఎంపీ.. స్మార్ట్సిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి.వెంకటేశ్వరరావు(జీవీ)తో కలిసి తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం రాత్రిన

(మిగతా 2లో)

విజయవాడలో భారీ అగ్నిప్రమాదం

400లకు పైగా వాహనాలు దగ్ధం

విజయవాడ, (విశాఖ సమాచారం): విజయవాడ నగరంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది ఏలూరు రోడ్ లోని స్టెల్లా కాలేజ్ సమీపంలో ఉన్న టీపీఎస్ షో రూమ్ అగ్నికి ఆహుతైంది. 400లకు పైగా టూ వీలర్స్ అగ్ని ప్రమాదంలో దగ్ధం అయ్యాయి. ఏలూరు రోడ్ లోని స్టెల్లా కాలేజ్ సమీపంలో ఉన్న షో రూమ్ లో తెల్లవారు జామున 5 గంటల ప్రాంతంలో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. అగ్ని ప్రమాద సమయంలో దాదాపు 650 కు పైగా ఎలెక్ట్రిల్ ,పెట్రోల్ వాహనాలు షో రూమ్ లో ఉన్నట్లు యాజమాన్యం చెబుతోంది. తెల్లవారు జామున భారీ ఎత్తున ఎగిసి పడ్డ మంటలు గమనించిన వ్యవధిలోనే షో రూమ్ మొత్తాన్ని పూర్తిగా దగ్ధం చేసాయి. ఈ అగ్ని ప్రమాదంలో 400 కు పైగా కొత్త వాహనాలతో పాటు కొన్ని సర్వీస్ కు వచ్చిన వాహనాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ఈ అగ్నిప్రమాదంలో లోపల మనుషులు లేకపోవటంతో ప్రాణ నష్టం తప్పి భారీగా ఆస్తి నష్టం జరిగింది. భారీ ఎత్తున ఎగిసి పడ్డ మంటలతో బిల్డింగ్ మొత్తం దగ్ధం అయింది. ఉదయానే లోపల ఏవో శబ్దాలు వస్తున్నాయంటూ సెక్యూరిటీ సిబ్బంది ఇచ్చిన సమాచారంతో అలెర్ట్ అయినా యాజమాన్యం

(మిగతా 2లో)

సెప్టెంబర్ 9 న ఏయూ స్నాతకోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ఆంధ్రవిశ్వవిద్యాలయం 87,88,89 మరియు 90వ సంయుక్త స్నాతకోత్సవాన్ని సెప్టెంబర్ 9వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తెలిపారు. ఏయూ కట్టమంచి రామలింగారెడ్డి ఉత్సవరంగం(స్నాతకోత్సవం మందిరం)లో మధ్యాహ్నం 3 గంటల నుంచి స్నాతకోత్సవం జరుగుతుందన్నారు. స్నాతకోత్సవంలో పాల్గొనేవారు మధ్యాహ్నం 1.30 గంటలలోపు తమకు కేటాయించిన సీట్లలో ఆసీనులు కావాలని సూచించారు.

6217 మందికి రూ.7.58 ద్వైవార్షిక నగదు మంజూరు

అనకాపల్లి, (విశాఖ సమాచారం): జిల్లాలో నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హత గల 6,217 మంది లబ్ధిదారులకు వివిధ పథకాల క్రింద రూ.7 కోట్ల 58 లక్షల 49 వేల 019లు జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. గురువారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులై ఉండి వివిధ కారణాల వల్ల లబ్ధి అందని వారికి నగదు లబ్ధిని అందించడంలో భాగంగా పర్చువల్ ద్వారా బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసారు. జిల్లా కలెక్టరు కార్యాలయం పీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జిఎన్ డబ్ల్యుఎస్ ప్రత్యేక అధికారి మంజులవాణి, డి ఆర్ డి ఎపిడి డైజి లబ్ధిదారులు పాల్గొన్నారుఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ద్వైవార్షిక మంజూరు కింద అర్హత ఉన్న 6,217 మంది లబ్ధిదారులను గుర్తించి వివిధ శాఖల అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కు చెందిన రూ.7,58,49,019 లను లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని చెప్పారు. ద్వైవార్షిక నగదు మంజూరులో భాగంగా 366 లబ్ధిదారులకు అమ్మఒడి రూ 54,90,000బి 1895 మందికి చేదోడు పథకంలో రూ. కోటి 89 లక్షల 50 వేలు, 111 మందికి ఈ బీసీ నేస్తంగా 16 లక్షల 65 వేలు, మత్స్యకార భరోసా కింద 23 మందికి 2లక్షల 30 వేలు, విద్యా దీవెన కింద 1615 మందికి 2 కోట్ల 12 లక్షల 30 వేల 756, వసతి దీవెన కింద 1233 మందికి రూ. కోటి 7లక్షల 24 వేలు, వైయస్సార్ ఆసరాగా 579 మందికి రూ కోటి 57 లక్షల 93 వేల 263, వైయస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు, ఇన్పుట్ సబ్సిడీ గా 395 మందికి 17 లక్షల 66 వేలు లబ్ధి చేకూరిందని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిఎన్ డబ్ల్యుఎస్ ప్రత్యేక అధికారి మంజులవాణి, డి ఆర్ డి ఎపిడి డైజి, డిఎల్ డివో ఉదయశ్రీ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం
శుక్రవారం 25-08-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షఋతువు
శ్రావణ మాసం
తిథి : శు. నవమి రా. 08.24
నక్షత్రం : జ్యేష్ఠ తె. 05.00
వర్జ్యం : ఉ. 10.59 ల 12.32

35 వార్డులో జోనల్ కమిషనర్ శివప్రసాద్ పర్యటన

కలెక్టరేట్, (విశాఖ సమాచారం): 35 వార్డులో జోనల్ కమిషనర్ శివప్రసాద్ పర్యటన మటన్ షాపులపై వచ్చిన ఫిర్యాదు మేరకు వార్డులో పర్యటన భాగంగా వేలంపేటలో ఉన్న మటన్ షాపులపై వచ్చిన ఫిర్యాదును జోన్ కమిషనర్ శివప్రసాద్ పర్యవేక్షించారు ఈ యొక్క కార్యక్రమంలో సాంత్రి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సెంటర్ సెక్రెటరీ మురళీకృష్ణ ఏమి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ నటుడు అల్లు అర్జున్.. 69వ జాతీయ చలన చిత్ర అవార్డులు

దిల్లీ: భారతీయ చలనచిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే జాతీయ చలనచిత్ర అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2021 సంవత్సరానికి గానూ 'పుష్ప: ది రైజ్'లో నటనకు గానూ జాతీయ ఉత్తమ నటుడి అవార్డును అల్లు అర్జున్ సొంతం చేసుకున్నారు. ఇక ఉత్తమ నటి అవార్డును ఈసారి ఇద్దరు పంచుకున్నారు. అలియా భట్ (గంగూబాయి కాఠియావాడి), కృతిసనన్(మిమి)లకు దక్కాయి. సినిమా రంగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన నటీనటులు, సాంకేతిక బృందానికి వివిధ కేటగిరీల్లో అవార్డులు దక్కాయి. 31 విభాగాల్లో ఫీచర్ ఫిల్మ్‌లకు, 24 విభాగాల్లో నాన్ ఫీచర్ ఫిల్మ్‌లకు, 3 విభాగాల్లో రచనా విభాగానికి అవార్డులు ప్రకటించారు. 2021 సంవత్సరానికి 281 ఫీచర్ ఫిల్మ్‌లు వివిధ విభాగాల్లో ఈసారి జాతీయ అవార్డుల కోసం ప్రస్కూటినీకి వచ్చినట్లు జ్యూరీ కమిటీ ప్రకటించింది. ఉత్తమ చిత్ర విమర్శకుడు కేటగిరిలో పురుషోత్తమచార్యులు (తెలుగు)కు అవార్డు దక్కింది.

2021 సంవత్సరానికి గానూ ఉత్తమ తెలుగు చిత్రంగా 'ఉప్పెన' ఎంపికైంది. ఇక ఉత్తమ హిందీ చిత్రంగా సర్దార్ ఉద్ధమ్, ఉత్తమ గుజరాతీ చిత్రం 'ఛల్లో' (ఛాత్ నుంచి అధికారికంగా ఆస్కార్‌కు వెళ్లింది), ఉత్తమ కన్నడ చిత్రంగా '777 చార్లీ', ఉత్తమ మలయాళీ చిత్రంగా "హోమ్' ఎంపికయ్యాయి. ఉత్తమ స్టంట్ కొరియోగ్రాఫర్ అవార్డు 'ఆర్ఆర్ఆర్', ఉత్తమ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ ప్రేమ రక్షిత్(ఆర్ఆర్ఆర్), ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్ 'ఆర్ఆర్ఆర్' (శ్రీనివాస మోహన్)లకు జాతీయ అవార్డులు దక్కాయి.

జాతీయ అవార్డుల విజేతలు వీరే

ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప: ది రైజ్), ఉత్తమ నటి: అలియా భట్ (గంగూబాయి కాఠియావాడి), కృతిసనన్ (మిమి), ఉత్తమ చిత్రం: రాకెట్రీ: ది నంబీ ఎఫెక్ట్ (హిందీ), ఉత్తమ దర్శకుడు: నిఖిల్ మహాజన్ (గోదావరి -మరాఠీ), ఉత్తమ సహాయ నటి: పల్లవి జోషి (ది కశ్మీర్ ఫైల్స్-హిందీ), ఉత్తమ సహాయ నటుడు: పంకజ్ త్రిపాఠి (మిమి-హిందీ), ఉత్తమ యాక్షన్ డైరక్షన్: కింగ్ సాలమన్ (ఆర్ఆర్ఆర్), ఉత్తమ కొరియోగ్రఫీ: ప్రేమరక్షిత్ (ఆర్ఆర్ఆర్), ఉత్తమ గీత రచన: చంద్రబోస్ (కొండపొలం), ఉత్తమ ప్లేబ్యాక్: నాయట్టు (మలయాళం), ఉత్తమ సంభాషణలు: గంగూబాయి కాఠియావాడి (హిందీ), ఉత్తమ సినిమాటోగ్రఫీ: సర్దార్ ఉద్ధమ్ (అవిక్ ముఖోపాధ్యాయ), ఉత్తమ నేపథ్య గాయని: శ్రేయఘోషల్ (ఇరివెన్ నిజాల్ - మాయావ ఛాయావా), ఉత్తమ నేపథ్య గాయకుడు: కాల భైరవ (ఆర్ఆర్ఆర్-కొమురం భీముడో), ఉత్తమ బాల నటుడు: భావిన్ రబారి (ఛల్లో షో-గుజరాతీ), ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రం :ఆర్ఆర్ఆర్ (రాజమౌళి), ఉత్తమ సంగీతం(పాటలు): ఉత్తమ సంగీతం(నేపథ్య): ఉత్తమ మేకప్: ఉత్తమ కాస్ట్యూమ్స్: ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్: ఉత్తమ ఎడిటింగ్: ఉత్తమ ఆడియోగ్రఫీ(లొకేషన్ సౌండ్): ఉత్తమ సౌండ్ డిజైనర్: ఉత్తమ సౌండ్ డిజైన్(ఫైనల్ మిక్స్).

సూర్యుడిపై పరిశోధనల గురించి ఇస్రో చీఫ్ కీలక ప్రకటన

చంద్రయాన్-3 విజయంతో తిరుగులేని రికార్డును నెలకొల్పింది ఇస్రో. దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన తొలి దేశంగా నిలిచింది. ఈ జోష్‌లోనే మరో ప్రతిష్ఠాత్మక ప్రయోగానికి సిద్ధమవుతోంది. సూర్యుడిపై చేపట్టనున్న ఆదిత్య మిషన్ గురించి ఇస్రో చీఫ్ ఎస్.సోమనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

సూర్యుడిపై పరిశోధనలకు ఆదిత్య మిషన్‌ను సెప్టెంబర్ మొదటివారంలో చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రయోగం కోసం ఆదిత్య మిషన్ సిద్ధమవుతోందని చెప్పారు. గగన్‌యాన్ ఇంకా ప్రాథమిక్ దశలోనే ఉందని చెప్పారు.

సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో ఒక మిషన్ చేపట్టాలని ఇస్రో చీఫ్ సోమనాథ్ ప్రకటించారు. దారి తప్పిన క్రూ మాడ్యూల్, క్రూ ఎస్కేప్ సామర్థ్యాన్ని పరీక్షిస్తామని వెల్లడించారు. పలు టెస్టు మిషన్ల తర్వాత 2025లో రోదసిలోకి మానవసహిత గగన్‌యాన్ మిషన్ ను చేబడతామని ప్రకటించారు. ఇక చంద్రయాన్ ల్యాండర్, రోవర్ చక్కగా పని చేస్తున్నాయని తెలిపారు.

(మొదటి పేజీ తరువాయిలు)

రేషన్లు, పెన్షన్లు, ఇతర పథకాలపై జగన్ మరో శుభవార్త

కారణంతో అందని వారిని కూడా ఎంపిక చేసి వారిని అందజేస్తున్నట్లు జగన్ తెలిపారు.

దీంతో పాటు గత ప్రభుత్వ హయాంలో వెయ్యి రూపాయలుగా ఉన్న పెన్షన్ కాస్తా వైసీపీ ప్రభుత్వంలో రూ.2750కి పెంచామన్నారు. ప్రతీ ఇంటికీ మేలు చేసేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వం తమదని, వారికి మంచిచేసే బాధ్యత తనదేనని సీఎం జగన్ తెలిపారు. దాన్ని నిలబెట్టుకుంటూ ఇవాళ అర్హులై పథకాలు అందుకోని వారికి లబ్ధి చేకూర్చినట్లు సీఎం జగన్ వెల్లడించారు. అనంతరం సదరు పథకాలు అందుకున్న లబ్ధిదారులు సీఎం జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

అష్టైశ్వర్యాలు ఇచ్చే వరలక్ష్మీ వ్రతం

కాబట్టి ఈ పండ్లను కూడా అమ్మవారికి నివేదించడం మరువకూడదు. వరలక్ష్మి పూజలో భాగంగా అష్టోత్తరశత నామావళి, మహాలక్ష్మి అష్టకమ్ తప్పకుండా ఉంటాయి. వీటితో పాటుగా కనకధారాస్తవం, లక్ష్మీ సహస్రనామం, అష్టలక్ష్మీ స్తోత్రం చదివితే అమ్మవారు మరింత ప్రసన్నులవుతారన్నది పెద్దల మాట. ఇలా నిష్ఠగా సాగిన పూజ ముగిసిన తర్వాత ఒక ముత్తయి దువుని అమ్మవారిగా భావించి ఆమెను అతిథిగా ఇవ్వడాని చెబుతారు. వరలక్ష్మీ పూజ రోజున ఇంట్లో శాకాహార మే భుజించాలి. ముత్తయిదువను సాగనంపిన తర్వాత భోజనం చేయాలి, సాయంత్రం వేళ పిల్లానందతో మంచి ముత్తయిదువులను పిలిచి తాంబూలాలు ఇవ్వాలి. అమ్మవారి పూజ ముగిసినా కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉద్యాసన చెప్పకూడదు. అలా చెబితే ఇంటి నుంచి లక్ష్మీదేవిని పంపినట్లే అవుతుంది. కలశానికి ఇరువైపులా ఏనుగు ప్రతిమలను పెట్టడం మర్చిపోకూడదు. ఏనుగు ప్రతిమలు లేని పక్షంలో ఏనుగు రూపంలో పసుపుముద్దలు కానీ, పసుపుకొమ్ములని కానీ అమ్మవారికి అభిముఖంగా నిలపాలి. వరలక్ష్మి వ్రతం రోజు ఉపవాసం కానీ జాగరణ కానీ ఉండాలన్న ఖచ్చితమైన నియమం లేదు. కానీ పూజ ముగిసేదాకా ఎలాంటి ఆహారమూ తీసుకోకూడదు. ఇలాంటి జాగ్రత్తలన్నింటిని తీసుకుని వ్రతం చేయడం వల్ల ఎటువంటి అమంగళమూ జరగదని పండితులు చెబుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ప్రగతి పథంలో ముందుకు సాగుతోంది

ఇష్టాగోష్ఠి కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీలన్ని నెరవేస్తున్నప్పటికీ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు జనసేన పవన్ కళ్యాణ్ తదితర ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారు అన్నారు. గత ప్రభుత్వ పనితీరు ప్రస్తుత ప్రభుత్వ పనితీరును సమగ్రంగా వివరించారు. 2019కి ముందు తరువాత రాష్ట్రంలో నాలుగు ఏళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని సంక్షేమాన్ని వివరించారు. రాష్ట్రంలో పేదరికం 2016 నుంచి 2019 వరకు 11.7% ఉండగా 2022 నాటికి అది ఆరు శాతానికి తగ్గింది అన్నారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు వృద్ధి చెందాయి అన్నారు. పారిశ్రామిక రంగంలో 56 534 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని తద్వారా 76 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. నాకు నేడు పథకం ద్వారా కోట్ల రూపాయలు వెచ్చించి పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఆధునికరించామని తెలిపారు. తమ ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు ప్రాధాన్యతిస్తుందని అందులో భాగంగా రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలను కొత్తగా ఏర్పాటు చేస్తున్నామని అందులో ఐదు కళాశాలలు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని కొన్ని కళాశాలలో ప్రవేశాలు కూడా త్వరలో జరుగుతాయని అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం 700 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించడంతోపాటు పశుభద్రమైన తాగునీరును అందించనున్నారు. 2014 ,15లో వార్షిక ఆహార ధాన్యాల ఉత్పత్తి 153.54 మెట్రిక్ టన్నులు ఉండగా, 2019-నాటికి 165.39 మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగిందన్నారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి కొన మేరకు పాత్రికేయులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు పొలవరం ఎడమ కాలువ పూర్తి అయితే 1,75,000 ఎకరాలు అవుతుందని నస్యశ్యామలవుతుందని, సుజల ప్రవంతి ప్రాజెక్టు పూర్తి అయితే ఈ ప్రాంతం మరింత వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఎందుకో ప్రభుత్వం పీటపై పూర్తిగా దృష్టి సారించలేదన్నారు. ఖరీఫ్ లో లక్ష ఎకరాల్లో నాట్లు పూర్తి చేయాల్సిన పరిస్థితుల్లో జల వనరుల సమృద్ధిగా లేక 4000 ఎకరాల్లో కూడా నాట్లు పడని పరిస్థితి నెలకొంది అన్నారు. ఈపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు, ఉద్యోగస్తులకు ఉద్యోగ పదవీ విరమణ కాలం 62 ఏళ్ళు చేయడం వల్ల రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లేకపోయాయని, ఉద్యోగస్తులు కూడా వయోభారం పెరిగి ఉద్యోగాలు చేసేందుకు ఇబ్బందులు కూడా ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ పత్రిక విలేకరుల ఆక్రెడిషన్లు మంజూరులో నిబంధనలు పెట్టిపూర్తి స్థాయిలో విలేకరులకు న్యాయం చేయడం లేదన్నారు. ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. విలేకరుల సమస్యలపై తనకు రిప్రజెంటేషన్ ఇవ్వాలని అనకాపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులకు సుబ్బారెడ్డి సూచించారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ వి.వి. సత్యవతి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, ఏపీఇన్ లాండ్ వాటర్ ప్లాంట్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, దిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

స్థాయి సంఘం సమావేశంలో అన్ని అంశాలు ఆమోదం

విభాగానికి సంబంధించి సుమారు రూ.140 లక్షలు ఆమోదం తెలిపారని, రెవెన్యూ విభాగానికి చెందిన లీజులు పెండింపులు, ఉద్యోగుల సర్వీస్ కు సంబంధించిన అంశాలతో పాటు ఇతర అంశాలను ఆమోదించారన్నారు.

ఈ సమావేశంలో స్థాయి సంఘ సభ్యులతో పాటు ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష కుమార్, డిసి(రెవెన్యూ) పణికాం, కార్యదర్శి పి. నల్లనయ్య, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, జెడి అమృత్ విజయ్ భారతి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పద్మజ, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్, కార్యనిర్వాహక ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాలకు అలర్ట్.. ఐదు రోజులపాటు భారీ వర్షాలు

కాగా, తెలంగాణ సహా ఏపీలోని పలు ప్రాంతాల్లో బుధవారం వర్షాలు కురిశాయి. కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఇవే వర్షాలు మరికొన్ని రోజులు కంటిన్యూ అవుతాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

కాగా.. ఇటీవల కురిసిన వర్షాలు మళ్లీ ముఖం చాటేయడంతో అన్నదాతలు.. వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమయినప్పటికీ.. చాలా ప్రాంతాల్లో వర్షాలు లేక పంటలు వేయలేదు..

జనసేనతో జై కొట్టుడా.. నైకొట్టుడా

ఇటీవల స్థానిక సంస్థల నిధులు మళ్లింపు,సర్పంచ్ ల సమస్యలపై ప్రభుత్వ తీరుపై రెండు పార్టీల అందోళనలు నిర్వహించాయి. జిల్లా కేంద్రాల వద్ద జరిగిన ధర్నాల్లో బీజేపీ నాయకులతో కలిసి జనసేన కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

సుమారు మూడేళ్లుగా కలిసి పొరాటాలు చేయని రెండు పార్టీలు మొదటిసారి ఒకే వేదికపై అందోళనకు దిగాయి. ఇకపై జనసేనో కలిసి ఉద్యమాలు చేయాలని విశాఖపట్నంలో జరిగిన సమావేశంలో పార్టీ కేడర్ కు పిలుపునిచ్చారు పురందేశ్వరి.

అంశాలవారీగా కలుపుకొని వెళ్లాలి నిర్ణయం

భారతీయ జనతాపార్టీ-జనసేన కలిసి ఉద్యమాలు చేసేలా పురందేశ్వరి కేడర్కు పిలుపునిచ్చారు. ఇదే సమయంలో ఎవరికి వారు సొంతంగా బలపడాల్సిన అవసరం ఉంది కాబట్టి అంశాల వారీగా కలిసి ఉద్యమాలు చేయాలని పురందేశ్వరి సూచించారు.ఇప్పటికే కేంద్రప్రభుత్వం గ్రామపంచాయతీలకు విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించిందంటూ బీజేపీ పదేపదే ఆరోపణలు చేస్తోంది.సర్పంచ్ ల సంఘం నేతలు పురందేశ్వరి కలిసి తమగోడు విన్నవించుకున్నారు.అటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సు కూడా కలిసి సమస్యలు చెప్పుకొన్నారు సర్పంచ్ లు.దీంతో ఈ సమస్యపై రెండు పార్టీలు కలిసి అందోళనకు పిలుపునివ్వాయి.

ఇదే విధంగా భవిష్యత్తులో కూడా కొన్ని అంశాలపై పొరాటాలు చేయాలని పురందేశ్వరి సూచించారు. ప్రజా సమస్యలతో పాటు తమ వద్దకు వచ్చే అంశాలను పరిగణనలోకి తీసుకుని జిల్లా స్థాయిలో లేదా రాష్ట్ర స్థాయిలో అందోళనలు నిర్వహించేలా పురందేశ్వరి కేడర్ ను సమాయత్తం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర కార్యవర్గంలో మార్పులు చేసిన పురందేశ్వరి.. జిల్లా కార్యవర్గాల్లో కూడా మార్పులు చేర్పులు చేయడం ద్వారా క్షేత్రస్థాయిలో మరింత దూకుడుగా ముందుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు.

ఇరు పార్టీలు కలిసి ముందుకెళ్లే యోచన..

ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వంపై మరింత దూకుడుగా ఆందోళనలు చేసేలా రెండు పార్టీలు ముందుకెళ్లనున్నాయి.జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తో పాటు బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి కూడా కొన్ని కామన్ సమస్యలను ఎక్కువగా ప్రస్తావిస్తున్నారు.రాష్ట్ర అప్పులు,కరెంట్ చార్జీల పెంపు,పీట్ల తొలగింపు,వాలంటీర్ల వ్యవస్థ వంటి అంశాలను ఇరు పార్టీల అధినేతలు ఎక్కువగా ప్రస్తావిస్తున్నారు.అవకాశం దొరికినప్పుడల్లా ఇలాంటి కీలక అంశాలపై ప్రభుత్వాన్ని ఎక్కువగా ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికే పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ద్వారా ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేస్తుంటే పురందేశ్వరి కూడా తనదైన స్టైల్ లో ఆరోపణలు కొనసాగిస్తున్నారు.ఇక రెండు పార్టీలు కలిసి ఆందోళనలు చేయడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచవచ్చనే ఆలోచనలతోనే కలిసి వెళ్లాలని నిర్ణయించారట.రెండు పార్టీలు కలిసి చేసే ఉద్యమాలపై త్వరలో ఓ క్లారిటీ ఇవ్వనున్నట్లు సమాచారం.మొత్తానికి ఏపీ ప్రభుత్వం టార్గెట్ గా బీజేపీ,జనసేన ముందుకెళ్లడంతో రాజకీయంగా చర్చకు దారితీసింది.

ముఖ్యమంత్రి వైఎస్.జగన్ జిల్లా పర్యటనలో స్వల్ప మార్పు

ధర్మేంద్ర ప్రదాన్‌తో కలసి చేరుకుంటారు. బహిరంగసభలో పాల్గొన్న అనంతరం మరదాం హెలిపాడ్‌కు చేరుకుని విశాఖకు బయలుదేరి వెళ్లనున్నారు. చినమేడపల్లిలో హెలిపాడ్ ఏర్పాటుకోసం నిర్ణయం తీసుకోవడంతో గురువారం ఉదయం నుంచే ముమ్మరంగా రోడ్డు భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం పనులు చేపట్టారు. జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ క్రీమతి ఎస్.నాగలక్ష్మి, ఎస్.పి. దీపిక పాటిల్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్.డి.ఓ. శేషశైలజలు చినమేడపల్లి వద్దకు ఉదయాన్నే చేరుకొని హెలిపాడ్ నిర్మాణం, శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించారు.

వైసీపీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంవీవీ సత్యనారాయణ

సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం అక్కరమని విజయనిర్మల తూర్పు నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు చూస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీగా ప్రస్తుత ఎమ్మెల్సీ పంతిక్కృష్ణ శ్రీనివాస్ పోటీచేసే అవకాశాలున్నట్లు సమాచారం.

విశాఖ తూర్పు టికెట్టు కోసం ఇప్పటికే ముగ్గురు ఆశిస్తున్నారు. దీని కోసం వీఎంఆర్డీఏ చైర్మన్‌గా అక్కరమని విజయనిర్మల, ఎమ్మెల్సీ పంతిక్కృష్ణ శ్రీనివాస్, విశాఖ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మధ్య గత కొంతకాలంగా పోటీ ఉంది. కానీ వచ్చే ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను విశాఖలో నిలబెట్టడంకు వైసీపీ కసరత్తు చేస్తోంది.

విజయవాడలో భారీ అగ్నిప్రమాదం

ఫైర్ సిబ్బందికి సమాచారం అందించింది. నిమిషాల్లోనే ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకుని వచ్చారు. సర్వీస్ రూమ్ లో షాట్ సర్క్యూట్ కారణంగా ఫైర్ యాక్సిడెంట్ అయినట్లుగా యాజమాన్యం చెప్తున్నప్పటికీ ఈ ఫైర్ యాక్సిడెంట్ పై అనేక అనుమానాలున్నాయి. షాట్ సర్క్యూట్ ఫైర్ యాక్సిడెంట్?కు కారణమా లేక ఇతర కారణాలు ఏమన్నా వున్నాయా అనే కోణంలో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ టీం ఫైర్ యాక్సిడెంట్ కు గల కారణాలపై ఆధారాలను సేకరిస్తుంది.

దాదాపు మూడు ఫైరింజన్లు ఘటనాస్థలానికి చేరుకుని మంటలు అదుపులోకి తీసుకొచ్చేందుకు యత్నించాయి. ప్రీక్యాబ్రిక్ వర్షతిలో నిర్మించిన పారుమ్ కావడం వల్లే మంటలు వేగంగా వ్యాపించాయని అగ్నిమాపక సిబ్బంది చెబుతున్నారు. గోదాములో సాధారణ టూ వీలర్లతో పాటు ఎలక్ట్రిక్ వాహనాలు కూడా పెద్ద సంఖ్యలో ఉండటంతో మంటలు వేగంగా విస్తరించాయని పేర్కొన్నారు. మరోవైపు పెట్రోల్ వాహనాలకు ఉంచే గోదాము సమీపంలోనే పెద్ద సంఖ్యలో ఎలక్ట్రిక్ వాహనాలను కూడా పార్క్ చేసి ఉంచడం.. అలాగే వాటికి ఛార్జింగ్ పెట్టడం వల్ల కూడా ప్రమాదం జరిగి ఉండొచ్చని మరికొంతమంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ చేస్తున్నామని.. తర్వాత అన్ని విషయాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 25-08-2023

కాన్వెంట్ అంటే అర్థం

'కాన్వెంట్'! అన్నింటిలో మొదటిది, ఈ పదం ఎక్కడ నుండి వచ్చిందో తెలుసుకోవడం అవసరం, కాబట్టి కొంచెం వెలుగులోకి తెద్దాం.

బ్రిటన్‌లో ఒక చట్టం ఉంది, "లివ్ ఇన్ రిలేషన్‌షిప్" ఒక అబ్బాయి మరియు అమ్మాయి ఎటువంటి వివాహ సంబంధం లేకుండా కలిసి జీవిస్తున్నారు, ఈ ప్రక్రియ ప్రకారం పిల్లలు కూడా జన్మించారు, ఆపై ఆ పిల్లలను చర్చిలో వదిలివేయడం.

ఇప్పుడు బ్రిటీష్ ప్రభుత్వం ముందు ఈ పిల్లలను ఏమి చేయాలనే తీవ్రమైన సమస్య వచ్చింది, అప్పుడు అక్కడి ప్రభుత్వం కాన్వెంట్‌లను తెరిచింది, అంటే అనాథలు మరియు చట్టవిరుద్ధమైన పిల్లల కోసం, ఈ కాన్వెంట్లు వారి కోసం తయారు చేయబడ్డాయి.

ఆ అనాథ మరియు చట్టవిరుద్ధమైన పిల్లల సంబంధాన్ని గ్రహించడానికి, వారు తండ్రి, తల్లి మరియు సోదరిని అనాథాశ్రమంలో నియమించారు, ఎందుకంటే ఆ పిల్లలకు చట్టబద్ధమైన తండ్రి లేదా తల్లి లేరు. కాబట్టి చట్టవిరుద్ధమైన పిల్లలకు కాన్వెంట్ చట్టబద్ధమైనది.

ఇంగ్లాండ్‌లోని మొదటి కాన్వెంట్ పాఠశాల 1609లో ఒక చర్చిలో ప్రారంభించబడింది, దీని చారిత్రక వాస్తవాలు కూడా ఉన్నాయి మరియు భారతదేశంలో మొదటి కాన్వెంట్ పాఠశాల 1842లో కలకత్తాలో ప్రారంభించబడింది. అయితే అప్పుడు మనం బానిసలం, నేడు లక్షల కాన్వెంట్ పాఠశాలలు నడుస్తున్నాయి.

కలకత్తాలో మొట్టమొదటి కాన్వెంట్ పాఠశాలను ప్రారంభించినప్పుడు, ఆ సమయంలో భారతదేశంలో ఈ చట్టం ప్రకారం దీనిని 'ఉచిత పాఠశాల' అని పిలిచేవారు.

కలకత్తా యూనివర్సిటీ ఏర్పడింది, బొంబాయి యూనివర్సిటీ ఏర్పడింది, మద్రాసు యూనివర్సిటీ ఏర్పడింది, ఈ మూడు బానిసత్వ కాలం నాటి విశ్వవిద్యాలయాలు ఇప్పటికీ ఈ దేశంలో ఉన్నాయి.

మెకాలే తన తండ్రికి ఒక లేఖ రాశాడు, అది చాలా ప్రసిద్ధ లేఖ. అని అందులో రాసుకున్నాడు.

"అటువంటి పిల్లలు ఈ కాన్వెంట్ పాఠశాలల నుండి బయటపడతారు, వారు ప్రదర్శనలో భారతీయులుగా ఉంటారు, కానీ మనస్సులో ఇంగ్లీష్ ఉంటారు. వారి దేశం గురించి వారికి ఏమీ తెలియదు. వారి సంస్కృతి గురించి వారికి ఏమీ తెలియదు. వారి సంప్రదాయాల గురించి కూడా వారికి తెలియదు.

వీళ్ళకి వాళ్ళ సొల్లు కూడా తెలీదు, ఈ దేశంలో ఇలాంటి పిల్లలు ఎప్పుడు ఉంటారు, బ్రిటీష్ వాళ్ళు వెళ్ళిపోయినా, ఇంగ్లీషు ఈ దేశాన్ని పదలదు. అప్పట్లో రాసిన లేఖలోని నిజం ఇప్పుడు ఈ దేశంలో స్పష్టంగా కనిపిస్తోందని, మన భాష మాట్లాడేందుకు మనం సిగ్గుపడుతున్నామని, ఇతరులపై ప్రభావం పడకుండా ఇంగ్లీషులో మాట్లాడాలని ఆ చర్య మహిమ చూడండి.

ఓహో ! మనలో మనం అల్పులమైపోయాం. తన స్వంత భాష మాట్లాడటానికి సిగ్గుపడే వ్యక్తి, అది ఇతరులను ఎలా ప్రభావితం చేస్తుంది?

"ఇంగ్లీష్ అంతర్జాతీయ భాష" అని ప్రజలు వాదిస్తారు.

ప్రపంచంలో 204 దేశాలు ఉన్నాయి మరియు ఇంగ్లీష్ మాట్లాడటం, చదవడం మరియు అర్థం చేసుకోవడం 11 దేశాలలో మాత్రమే, అప్పుడు ఇది అంతర్జాతీయ భాష ఎలా?

పదాల పరంగా కూడా, ఇంగ్లీష్ గొప్పది కాదు, పేద భాష. ఈ బ్రిటీషువారి బైబిల్ కూడా ఆంగ్లంలో లేదు మరియు యేసుక్రీస్తు ఆంగ్లంలో మాట్లాడలేదు.

అరామిక్ క్రీస్తు భాష మరియు బైబిల్ భాష.

అరామిక్ భాష యొక్క లిపి మన బంగ్లా భాషని పోలి ఉండేది. కాలక్రమంలో ఆ భాష అంతరించిపోయింది.

ఇప్పుడు చూడండి భారత దేశంలో భారతీయుల మూర్ఖత్వం.

చట్టబద్ధమైన తల్లిదండ్రులు, సోదరులు మరియు సోదరీమణులు ఉన్నవారు కాన్వెంట్‌కు వెళతారు, కాబట్టి ఒక తండ్రి ఇంట్లో ఉండే మరొకరిని కాన్వెంట్‌లో తండ్రి అని పిలుస్తారు. ఈరోజు ఎవరు చూసినా "బజరంగ్ బాలి కాన్వెంట్ స్కూల్", మా భగవతి కాన్వెంట్ స్కూల్ లాంటి కాన్వెంట్ ఓపెన్ చేస్తున్నారు.

దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, బ్రిటిష్ వారు మనం వదిలివేసిన అన్ని వస్తువులను ఎంతో ఆదరించి పోగుచేసుకున్నారు, అయినప్పటికీ వారి వదిలిపెట్టిన బానిస ఆలోచనను నింపడం ద్వారా మనమందరం గర్వపడతాము.

ముందుకు వెళ్దాం, ఎవరైనా ఆశ్రయ కాన్వెంట్ స్కూల్ గురించి మాట్లాడినప్పుడు లేదా మాట్లాడినప్పుడు, మేము అతనికి పైన పేర్కొన్న వాస్తవాలను ఖచ్చితంగా పరిచయం చేస్తాము.

దక్షిణ మధ్య రైల్వే

దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులకొరకు వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in నందు చూడ వచ్చును.

ప్రకటన నోటీస్ నెం. 02/2023/ఎస్‌టీజెఎ/ఇజెడ్‌ఎ

తేదీ: 22-08-2023

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమ్మర్షియల్ మేనేజర్ దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్, విజయవాడ వారి 18 సంబంధిత్వములు ఇయ్యము, ప్రపంచ భారతపౌరులు/కార్పొరేషనులు మరియు స్టేషన్ లిక్విడ్ బుకింగ్ ఫెసిలిటీస మరియుకరం కొరకు 27 ఎస్‌ఎన్‌ఇ-6 మరియు 2 ఎస్‌ఎన్‌ఇ-5 కేటగిరి రైల్వేస్టేషన్ల పర్యవేక్షణ కొరకు దక్షిణ మధ్య రైల్వే ఎస్‌టీజెఎ పరిధిలో విజయవాడ డివిజన్ యందు విజయవాడ డివిజన్ యందు దగుల తేలుపడిన మరియు ప్రస్తుతం గల కొంతస్థలాలో కమర్షియల్ సూపర్‌వైజర్ టికెట్‌లు ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ టికెటింగ్ సప్లయ్ చైన్ ద్వారా (యూటీఎస్) విక్రయించుటకు కొరకు దరఖాస్తులు ఆహ్వానించుచున్నది. దరఖాస్తుదారులు ఉదయాపరించబడిన రైల్వేస్టేషన్ యొక్క ప్రదేశం గల డబ్బులో నివసించేచ్చో ఉండాలి. ఈ కాంట్రాక్టు కాలపరిమితి మూడు (03) ఎలాటిమెంట్ పై వేలంచుచుండును.

ఏని వివరణ	కాంట్రాక్టు కాలపరిమితి	ధరావత్తు	మిందు రాకుమెంట్ వేయు	టెండరు సమర్పించు తేదీ
విజయవాడ డివిజన్ యందు ఎస్‌ఎన్‌ఇ-5 వర్గ స్టేషన్లు గల రెండు బుకింగ్ కౌంటర్లు మరియు ఎస్‌ఎన్‌ఇ కేటగిరికి చెందిన ఆర్‌పి ఏరు (27) స్టేషన్ల వర్గ ఆపరేటర్ల టిక్కెట్లను ప్రదానించుటకు.	మూడు (03) సంవత్సరములు	ఎస్‌ఎన్‌ఇ-5 - రూ. 5,000 & ఎస్‌ఎన్‌ఇ-6- రూ. 2,000	ఉపతం	25.09.2023 గం. 10.00 ల నుండి 15.00 ల వరకు

ఎస్‌టీజెఎ కాంట్రాక్టు స్టేషన్ల జాబితా

వ. సంఖ్య	స్టేషన్ పేరు	కోడ్	కేటగిరి	వ. సంఖ్య	స్టేషన్ పేరు	కోడ్	కేటగిరి
1	అప్పికట్ల	APL	NSG-6	16	పడుమూరు	PGU	NSG-6
2	అవనిగడ్డ	AVLJ	NSG-6	17	పెదపూడిపాకలి	PVD	NSG-6
3	అళ్లిపి	AL	NSG-6	18	పూజ్	PUA	NSG-6
4	బాపట్లలు	BVL	NSG-6	19	రేగుపాలెం	REG	NSG-6
5	బత్తరుంట	BTTR	NSG-6	20	సుబ్బరాయపురం	SPF	NSG-6
6	చరగపాడు	CJM	NSG-6	21	సూరంపల్లిపాలెం	SDM	NSG-6
7	గొల్లపాలెం	GLP	NSG-6	22	తెట్టు	TTU	NSG-6
8	ఇందుపల్లి	IDP	NSG-6	23	ఉంటపాడు	UPD	NSG-6
9	కరియం	KYM	NSG-6	24	ఉప్పులూరు	UPL	NSG-6
10	కర్లపూడి	KLDJ	NSG-6	25	ఉప్పుగుండాలు	UGD	NSG-6
11	కొమ్మాది	KRV	NSG-6	26	వెంకటాచలం	VKT	NSG-6
12	కొండయ్యపాలు	KJJ	NSG-6	27	వేటపాలెం	VTM	NSG-6
13	మరుమాళ్లు	MBL	NSG-6	28	నర్సీపట్నం రోడ్డు	NRP	NSG-5
14	వేమవరప్పాడు	MPU	NSG-6				
15	మోటూరు	OTR	NSG-6	29	నూజిడు	NZD	NSG-5

ముఖ్యమైన తేదీలు

ఎస్‌టి. రైల్వే వెబ్‌సైట్ మందే టెండరు ఫారములు డౌన్‌లోడింగ్ చేయుట	24-08-2023
టెండరు ఫారములు సమర్పించు తేదీ మరియు సమయం	తేదీ: 25-09-2023 గం. 10.00ల మంచి తేదీ: 25-09-2023 గం. 15.00ల వరకు
టెండరు బాక్సు మూసివేయు తేదీ మరియు సమయం	తేదీ: 25-09-2023 గం. 15.00ల.
టెండరు బాక్సు తెరచు తేదీ మరియు సమయం	తేదీ: 25-09-2023 గం. 15.30ల.

గమనిక : ఒకవేళ టెండరు తెరచుటకు తేదీ ప్రయత్న సెలవుదినంగా ప్రకటించబడినట్లయితే తదుపరి పనిదినము నాడు కేటాయించిన ప్రదేశంలో డివిజనల్ కమ్మర్షియల్ మేనేజర్ వారి కార్యాలయములు, డిజిటల్ ఛార్జ్ కాంపౌండ్, నార్త్ బ్లాక్, విజయవాడ- 520 001 వద్ద టెండరులోని టెండరు బాక్సులందు ధరావత్తులో సహా వేయబడును.

టెండరు ఫారం మరియు ఇతర వివరములు దక్షిణ మధ్య రైల్వే వెబ్‌సైట్ scr.indianrailways.gov.in నుండి పొందవచ్చును. ఏవైన ఇతర వివరములు కొరకు దగువ పరంకరం చేసిన వారి కార్యాలయము నందు పనివేళలలో సంప్రదించవలెను.

A1343 ఎస్‌ఆర్. డివిజనల్ కమ్మర్షియల్ మేనేజర్, విజయవాడ

తిరుమలలో ఐదు చిరుతలు సంచరిస్తున్నట్టు అనుమానం

చిన్నారి లక్షితపై చిరుత పంజాతో టీటీడీ, ఫారెస్ట్ అధికారులు చేపట్టిన వన్యమృగాల ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ ఆపరేషన్‌లో చిరుతలతో పాటు ఎలుగుబంట్లు కూడా కనిపిస్తున్నాయి. కాలినడక మార్గాల్లో 320కి పైగా ట్రాప్ కెమెరాలు, 36 బోన్లు ఏర్పాటు చేశారు. చిన్నారి కౌశిక్‌పై చిరుత దాడి తర్వాత ఒకటి.. చిన్నారి లక్షితపై పంజా తర్వాత రెండు చిరుతలు చిక్కాయి. గతంలో అప్పుడప్పుడు తిరుమల కాలినడక బాట, గెస్ట్ హౌస్ వద్ద వంటి ప్రాంతాల్లో కనిపించే వన్యమృగాలు.. ఎన్నడూ లేనివిధంగా గత కొన్ని రోజులుగా హల్ చల్ చేస్తున్నాయి. బాలుడిపై దాడి చేసిన ఘటన మరవకముందే శ్రీవారి దర్శనం కోసం వెళ్తున్న చిన్నారి లక్షితపై చిరుత దాడి చేసి మరణానికి కారణం అయింది. దీంతో అలిపిరి , శ్రీవారి మెట్ల మార్గంలో శ్రీవారిని దర్శించుకోవడానికి వెళ్లే భక్తుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. నిత్యం భక్తులతో సందడిగా ఉండే ఈ కాలినడక మార్గాలు.. ఇప్పుడు భక్తులు లేక వెలవెలబోతున్నాయి. దీంతో టీటీడీ రంగంలోకి దిగింది. వన్యమృగాల రాకను అడ్డుకోవడానికి.. భక్తులలో నెలకొన్న భయాందోళనలు తొలగించడానికి అనేక చర్యలు చేపట్టింది. చిన్నారి లక్షితపై చిరుత పంజాతో టీటీడీ, ఫారెస్ట్ అధికారులు కొనసాగుతోంది. ఈ ఆపరేషన్‌లో చిరుతలతో పాటు ఎలుగుబంట్లు కూడా కనిపిస్తున్నాయి. కాలినడక మార్గాల్లో 320కి పైగా ట్రాప్ కెమెరాలు, 36 బోన్లు ఏర్పాటు చేశారు. చిన్నారి కౌశిక్‌పై చిరుత దాడి తర్వాత ఒకటి.. చిన్నారి లక్షితపై పంజా తర్వాత రెండు చిరుతలు చిక్కాయి. నామాలగని ప్రాంత పరినరాల్లో మొత్తం ఐదు చిరుతలు సంచరిస్తున్నట్టు అధికారులు అనుమానిస్తున్నారు. మరో రెండు చిరుతల్ని బంధించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఓ చిరుత బోన్ దగ్గరికి వెళ్లినట్టే వెళ్లి పక్క నుంచి వెళ్లిపోయింది. ఓ ఎలుగుబంటి కూడా ఆ ప్రాంతంలోనే సంచరిస్తున్నట్టు గుర్తించారు. ఈ రెండింటిని బంధించాలని చాలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు.

శేషాచలంలో ఎన్ని చిరుతలు ఉన్నాయనే దానిపై క్లారిటీ లేదు. అయితే ట్రాప్ కెమెరాల్లో మాత్రం చిరుతల సంచారంతో వాటి సంఖ్య ఎక్కువగానే ఉండొచ్చన్న అనుమానాలు ఉన్నాయి. ఆపరేషన్ చిరుతలో దాదాపు వెయ్యి మంది సిబ్బంది పాల్గొంటున్నారు. అవసరమైతే ట్రాప్ కెమెరాలు.. అధునాతన బోన్లతో పాటు స్నిఫర్ని పెంచాలని అటవీశాఖ అధికారులు భావిస్తున్నారు. ఆ ఆపరేషన్ నిరంతరం కొనసాగుతుందని.. భక్తుల భద్రతకు పెద్దపీట వేస్తామంటున్నారు టీటీడీ, ఫారెస్ట్ అధికారులు. ప్రస్తుతానికి భక్తులకు సెక్యూరిటీ ఇస్తూ కొండపైకి పంపిస్తున్నారు.

ప్రపంచ దేశాల ప్రయోజనాలు సరే.. చంద్రుడిపై హక్కులు ఎవరికి?

కొన్ని దశాబ్దాలుగా చంద్రుడిపై వరుస పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. ఎప్పుడో అమెరికా వాళ్ల కాళ్ల మీదనే మొదలైన అవనినే సమాధానమే వస్తుంది. ఈ విషయంలో అంతర్జాతీయ చట్టాలు ఉన్నాయి.

అంతరిక్ష పరిశోధనలకు సంబంధించి ఐక్యరాజ్యసమితి 1966లోనే 'ఔటర్ స్పేస్ ట్రీటీ'ని తీసుకొచ్చింది. ఆ ఒప్పందం ప్రకారం చందమామ, ఇతర ఖగోల వస్తువులపై ఏ దేశమూ సార్వభౌమాధికారాన్ని ప్రకటించుకోకూడదు. అన్ని దేశాల ప్రయోజనం కోసమే ఖగోళ అన్వేషణ జరగాలి. అయితే చందమామలోని ఏదైనా ప్రాంతంపై హక్కులను ప్రకటించుకోవచ్చా? అనే దానిపై స్పష్టతలేదు.

దీన్ని అనుసరిస్తూ 1979లో మూన్ అగ్రిమెంట్ తెరపైకి వచ్చింది. దీని ప్రకారం ఏ ప్రభుత్వ, అంతర్జాతీయ, ప్రభుత్వేతర సంస్థలు, వ్యక్తులు చందమామను తమ ఆస్తిగా ప్రకటించుకోవడం, చందమామ, అక్కడి సహజ వనరులు మానవాళి ఉమ్మడి సొత్తు. ఈ ఒప్పందం 1984లో అమలులోకి వచ్చింది. అయితే చందమామపై ల్యాండర్లు పంపిన అమెరికా, రష్యా, చైనా మాత్రం ఈ ఒప్పందాన్ని ఆమోదించలేదు.

2020లో అమెరికా ఆర్టెమిస్ ఒప్పందాన్ని ప్రతిపాదించింది. చందమామపై సురక్షితంగా ప్రయోగాలు చేపట్టడం దీని ఉద్దేశం. ఇందులో కెనడా, జపాన్, ఐరోపా దేశాలు భాగస్వాములుగా ఉన్నాయి. ఇందులో భారత్ కూడా చేరడం గమనార్హం.

చంద్రయానంలో మన మహిళామణులు



అల్లంత దూరాన ఉన్న జాబిలిమ్మను చూసి మురిసిపోతుంటాం.. 'చందమామ రావె.. జాబిల్లి రావె..' అని పాడుతూ పిల్లలకు గోరుముద్దలు తినిపిస్తాం. ఇలా చూసి మురిసిపోవడం కాదు.. జాబిల్లి పైకి అడుగుపెట్టే మార్గాని సుగమం చేయడంలో కీలక పాత్ర పోషించారు కొందరు మహిళలు. ఇందుకు చంద్రయాన్-3 ప్రయోగమే ప్రత్యక్ష ఉదాహరణ. ఈ ప్రాజెక్టులో తెర పైకి కనిపించే మహిళా సైంటిస్టులు తక్కువే అయినా.. తెర వెనుక ప్రయోగం కోసం సుమారు 54 మంది మహిళా ఇంజనీర్లు/సైంటిస్టులు నేరుగా పనిచేసినట్లు ఇస్రో ప్రకటించింది. చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో.. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టిలో భాగమైన కొందరు కీలక మహిళా సైంటిస్టుల గురించి తెలుసుకుందాం..

నక్షత్రాలను చేరాలని..!

అంతరిక్ష రంగంలో చేరాలనే తన చిన్ననాటి కలను సాకారం చేసుకొని తనదైన పనితనంతో 'రాకెట్ ఉమన్ ఆఫ్ ఇండియా'గా పేరు తెచ్చుకున్నారు రీతూ కరిధాల్. ప్రస్తుతం విజయవంతమైన 'చంద్రయాన్-3' ప్రయోగానికి మిషన్ డైరెక్టర్‌గా వ్యవహరించిన రీతూ.. దీని కమాండింగ్ బాధ్యతల్ని నిర్వర్తించారు. ఈ ప్రయోగంలో పాలుపంచుకున్న కీలక శాస్త్రవేత్తల బృందంలో రీతూ ఒక్కరే మహిళా కావడం విశేషం.

లక్నో యూనివర్సిటీ నుంచి భౌతికశాస్త్రంలో ఎమ్మెస్సీ పూర్తి చేసిన ఆమె.. బెంగళూరులోని 'ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్'లో ఎంటెక్ చేశారు. లక్నోలో పుట్టిపెరిగిన ఆమె చిన్నతనంలో నక్షత్రాలను, చంద్రుడిని చూస్తూ ఎప్పటికైనా వాటిపై పరిశోధనలు చేయాలని, అంతరిక్షం వైనకున్న గుట్టును బయటపెట్టాలని కలలు కనేవారట. అయితే ఆమె చదువుకునే రోజుల్లో ఇప్పుడున్నట్లుగా కోచింగ్ ఇనిస్టిట్యూట్స్, ట్యూషన్స్.. వంటి సదుపాయాలు లేవట! అయినా ఇంతలా రాణించడానికి గల కారణమేంటని అడిగితే.. స్వీయ ప్రేరణే అంటారామె. ప్రతి క్షణం తనని తాను ప్రోత్సహించుకుంటూ చదువులో రాణించానంటారు రీతూ.

1997లో ఇస్రోలో ఏరోస్పేస్ ఇంజినీర్‌గా విధుల్లో చేరిన ఆమె.. 'మార్స్ ఆర్బిటార్ మిషన్ (మామ్)', 'మంగళ్‌యాన్'.. వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు డిప్యూటీ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. ఇస్రో ఎందరో ప్రతిష్టాత్మకంగా భావించిన ఈ రెండు ప్రాజెక్టులు విజయవంతం అవడంలో రీతూ పాత్ర అసాధారణం అని చెప్పుకోవాలి. ఇక 2019లో చేపట్టిన 'చంద్రయాన్-2' ప్రాజెక్టికి కూడా మిషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఇలా నిరంతరాయంగా తన విధుల్లో బిజీగా ఉన్నప్పటికీ తన ఇద్దరు పిల్లల బాధ్యతను సైతం చక్కగా నిర్వర్తిస్తూ నేటి మహిళలకు వర్క్-లైఫ్ బ్యాలన్స్ పాఠాలు నేర్పుతున్నారు రీతూ. తన పనితనానికి గుర్తింపుగా 2007లో అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతుల మీదుగా 'ఇస్రో యంగ్ సైంటిస్ట్ అవార్డు' అందుకున్నారు. అలాగే తన నాయకత్వంలో విజయవంతమైన 'మామ్' ప్రాజెక్ట్ గురించి టెడ్, టెడెక్స్.. వంటి వేదికలపై కూడా తన గళాన్ని వినిపించారీ మహిళా సైంటిస్ట్.

ఐదు ఉపగ్రహాల తయారీలో..!

అంతరిక్ష రంగంలో పని చేయాలన్న లక్ష్యాన్ని చిన్న వయసులోనే నిర్దేశించుకున్నారు చిత్తూరుకు చెందిన కల్పన కాలహస్తి. చెన్నైలో బీటెక్ తీసిన చదివిన ఆమె.. 2000లో ఇస్రోలో శాస్త్రవేత్తగా విధుల్లో చేరారు. ఆమె తండ్రి మద్రాసు హైకోర్టులో ఉద్యోగి. తల్లి గృహిణి. మొదట ఇస్రోకోటలో ఐదేళ్లపాటు విధులు నిర్వర్తించిన కల్పన.. 2005లో బదిలీపై బెంగళూరులోని ఉపగ్రహ కేంద్రానికి వెళ్లారు. అక్కడే ఐదు ఉపగ్రహాల రూపకల్పనలో పాలుపంచుకున్నారు. తాజాగా విజయవంతమైన చంద్రయాన్-3 ప్రాజెక్టుకు అసోసియేట్ డైరెక్టర్‌గా వ్యవహరించిన ఆమె.. చంద్రయాన్-2 ప్రాజెక్టులోనూ కీలక పాత్ర పోషించారు.

కాఫీ వ్యాపారి కూతురు!

అందరిలా కాకుండా అరుదైన రంగాల్ని ఎంచుకోవాలని, ప్రత్యేక గుర్తింపు సంపాదించాలని అరాటపడుతుంటారు కొందరు మహిళలు. అయితే అందుకు తపనే కాదు.. పట్టుదలా కావాలి. ఇలా పట్టు వీడకుండా తన అంతరిక్ష కలను సాకారం చేసుకున్నారు కర్ణాటకలోని తుప్పూరు గ్రామానికి చెందిన మహిళా శాస్త్రవేత్త డాక్టర్ కె. నందిని. అమె తండ్రి కేశవమూర్తి కాఫీ వ్యాపారం చేస్తుంటారు.. తల్లి మంగళ గృహిణి. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పైచదువులు చదివిన నందిని.. పీహెచ్‌డీ పూర్తిచేశాక బెంగళూరు ఇస్రోలో విధుల్లో చేరారు. గత ఎనిమిదేళ్లుగా అక్కడే శాస్త్రవేత్తగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆమె.. తాజాగా విజయవంతమైన చంద్రయాన్-3 సైంటిస్టుల బృందంలో ఒకరు. చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియలోనూ కీలకంగా వ్యవహరించిన నందిని.. మూడేళ్ల క్రితం చేపట్టిన 'చంద్రయాన్-2' ప్రయోగంలోనూ ముఖ్య భూమిక పోషించారు.

ప్రతిభతో అందలమెక్కి..!

గత కొన్నేళ్లుగా ఇస్రోలో సీనియర్ సైంటిస్ట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు మంగళూరు వాసి సుమన వాకే. అంతరిక్ష రంగంలో మగవాళ్లే ఎక్కువగా కనిపించే తరుణంలో తాను తన కెరీరను ఇదే రంగంలో కొనసాగించాలని నిర్ణయించుకున్నారామె. పాఠశాల దశ నుంచే ప్రతిభ గల విద్యార్థినిగా పేరు తెచ్చుకున్న సుమన.. కెనరా ప్రి-గ్రాడ్యుయేషన్ కాలేజీలో చదువుకున్నారు. ఇస్రోలో తన సుదీర్ఘ కెరీర్‌లో భాగంగా.. పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లో భాగమైన ఆమె.. తాజాగా 'చంద్రయాన్-3' విజయవంతమవడంలో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం ఈ ప్రయోగ విజయాన్ని, అందులో సుమన పాత్రను మంగళూరు ప్రజలు సెలబ్రేట్ చేసుకుంటూ.. ఆమెను ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు.

అంతరిక్ష ప్రయోగాల్లో.. రాకెట్ డిజైనింగ్, ఇతర హార్డ్‌వేర్ పనులే కాదు.. దాన్ని నింగిలోకి పంపించాక.. అది నిర్దేశిత కక్ష్యలోనే తిరుగుతోందా? ఒక దశ తర్వాత మరో దశ పూర్తి చేస్తోందా? అన్న విషయాలు చూస్తే మనకు అర్థం కవు. అందుకే ఆయా విషయాల గురించి విశ్లేషించి చెప్పే బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నారు పి. మాధురి. రాకెట్ లాంచ్ కామెంటేటర్‌గా గుర్తింపు పొందిన ఆమె.. ఇప్పటివరకు ఇస్రో ప్రయోగించిన ఎన్నో రాకెట్లకు కామెంటేటర్‌గా వ్యవహరించారు. ప్రస్తుతం 'చంద్రయాన్-3' కోసమూ పనిచేశారామె. ప్రస్తుతం శ్రీహరికోట రాకెట్ పోర్ట్ నుంచి ఆమె విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో తనదైన నైపుణ్యాలతో ప్రముఖులు, ఇతర సైంటిస్టుల ప్రశంసలందుకున్నారు మాధురి.

వీరితో కలుపుకొని మొత్తంగా 54 మంది మహిళల బృందం చంద్రయాన్-3 ప్రాజెక్టు రూపకల్పనలో నేరుగా పాలుపంచుకుందని ఇస్రో పేర్కొంది. ఈ క్రమంలో ఈ మిషన్‌లోని వివిధ వ్యవస్థలకు డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్లుగా, ప్రాజెక్ట్ మేనేజర్లుగా ఈ మహిళా శాస్త్రవేత్తలు పాలుపంచుకున్నారు. ఇక ఇటీవలే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రసంగించిన ప్రధాని మోదీ.. ఈ మహిళల కృషి, పట్టుదలను ప్రత్యేకంగా



కొనియాడారు. ఇక తాజాగా సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియ కూడా విజయవంతం కావడంతో 'చంద్రయాన్-3' బృందంపై మరోసారి ప్రశంసల జల్లు కురిపించారాయన.

డైలీ 'ఇది' ఫాలో అయితే చాలు... జుట్టు రాలడం ఆగిపోతుంది

ఈ రోజుల్లో జుట్టు రాలడం అనేది చాలా సాధారణ సమస్యగా మారింది. రోజురోజుకు యువత జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారు. హార్మోన్ల మార్పులు మరియు పోషకాహార లోపాలు మీ జుట్టు రాలడానికి కారణం కావచ్చు.

జుట్టు రాలడానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ, మీ రెగ్యులర్ రోజువారీ అలవాట్లు దానిని గణనీయంగా తగ్గించడంలో సహాయపడతాయని మీకు తెలుసా? అవును. హెల్తీ హెయిర్ కేర్ నియమావళిని అనుసరించడం మీ జుట్టు ఆరోగ్యానికి మంచిది.

ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలకు మరియు అధిక జుట్టు రాలడాన్ని నిరోధించే ఐదు ముఖ్యమైన అలవాట్ల గురించి తెలుసుకోండి. ఈ అలవాట్లను అనుసరించడం ద్వారా, మీరు సహజంగా బలమైన మరియు మృదువైన జుట్టును కాపాడుకోవచ్చు.

సమతుల్య ఆహారం తీసుకోండి: ఆరోగ్యకరమైన జుట్టును కాపాడుకోవడంలో సమతుల్య ఆహారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీ ఆహారంలో విటమిన్లు, ఖనిజాలు మరియు ప్రోటీన్లు సమృద్ధిగా ఉండేలా చూసుకోండి. ఆకు కూరలు, గుడ్లు, చేపలు, గింజలు మరియు విత్తనాలు వంటి ఆహారాలను చేర్చండి.

ఎందుకంటే అవి జుట్టు ఆరోగ్యానికి అవసరమైన పోషకాల యొక్క అద్భుతమైన వనరులు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లను మానుకోండి. ఎందుకంటే అవి మీ శరీరానికి జుట్టు పెరుగుదలకు అవసరమైన పోషకాలను అందకుండా చేస్తాయి. అల్పాహారం కోసం, మీరు బెర్రీలతో కూడిన ఓట్స్ గిన్నె మరియు కొన్ని బాదంపప్పులను తీసుకోవచ్చు.

స్కాల్ప్ మసాజ్ ప్రయత్నించండి: రెగ్యులర్ స్కాల్ప్ మసాజ్ జుట్టు మూలాలకు రక్త ప్రసరణను ప్రేరేపిస్తుంది. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది మరియు జుట్టు రాలడాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ కొన్ని నిమిషాల పాటు మీ స్కాల్ప్‌ను వృత్తాకార కదలికలలో సున్నితంగా మసాజ్ చేయండి. మీ వేలికొనలను ఉపయోగించి మంచి మసాజ్ తలకు రక్త ప్రసరణను పెంచుతుంది మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

పడుకునే ముందు, కొన్ని చుక్కల గోరువెచ్చని కొబ్బరి లేదా ఆలివ్ నూనెను మీ తలకు పట్టించి ఐదు నిమిషాల పాటు సున్నితంగా మసాజ్ చేయండి. ఇది మిమ్మల్ని రిలాక్స్ చేయడమే కాకుండా మీ స్కాల్ప్‌కు పోషణనిస్తుంది మరియు మీ జుట్టును బలపరుస్తుంది.

సరైన జుట్టు సంరక్షణ ఉత్పత్తులను ఎంచుకోండి : జుట్టు రాలడాన్ని తగ్గించడానికి సరైన జుట్టు సంరక్షణ ఉత్పత్తులను ఉపయోగించడం చాలా ముఖ్యం. కఠినమైన రసాయనాలు మరియు సల్ఫేట్‌లు లేని సున్నితమైన షాంపూలు మరియు కండిషనర్‌లను ఎంచుకోండి. కలబంద, టీ ట్రీ ఆయిల్ లేదా కెరాటిన్ వంటి సహజ పదార్థాలను కలిగి ఉన్న ఉత్పత్తులను ఎంచుకోవడం ద్వారా ప్రారంభించండి.

ఎందుకంటే అవి జుట్టును బలోపేతం చేయడానికి మరియు జుట్టు పెరుగుదలను పెంచడానికి సహాయపడతాయి. బయోటిన్ మరియు విటమిన్ ఇతో సుసంపన్నమైన సల్ఫేట్ లేని షాంపూని ఉపయోగించాలని నిర్ధారించుకోండి. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది మరియు జుట్టు చిట్లడం తగ్గిస్తుంది.

అధిక వేడి స్టైలింగ్‌ను నివారించండి : కర్లింగ్ ఐరన్‌లు, స్ట్రెయిట్‌నర్‌లు మరియు బ్లో డ్రైయర్‌లు వంటి హీట్-స్టైలింగ్ సాధనాలను ఎక్కువగా ఉపయోగించడం వల్ల మీ జుట్టుకు హాని కలుగుతుంది. ఈ సాధనాల వినియోగాన్ని తగ్గించండి మరియు సాధ్యమైనప్పుడల్లా వేడి-రహిత స్టైలింగ్ ప్రత్యామ్నాయాలను ఎంచుకోండి. మీరు హీట్ స్టైలింగ్ సాధనాలు తప్పనిసరిగా ఉపయోగించినట్లయితే, నష్టాన్ని తగ్గించడానికి హీట్ ప్రొటెక్టెంట్.

స్ట్రెస్‌ని ఉపయోగించాలని నిర్ధారించుకోండి : కర్లింగ్ ఐరన్‌ని ఉపయోగించకుండా, మీ జుట్టును అధిక వేడికి గురిచేయకుండా సహజంగా కనిపించే కర్ల్స్‌ను సాధించడానికి రాత్రిపూట మీ జుట్టుపై రోలర్‌లను ఉపయోగించి ప్రయత్నించండి. మరుసటి రోజు, మీ జుట్టు చిక్కైనట్లు కనిపిస్తుంది.

ఒత్తిడి స్థాయిలను నిర్వహించండి : ఒత్తిడి జుట్టు రాలడానికి దోహదం చేస్తుంది. యోగా, ధ్యానం లేదా లోతైన శ్వాస వ్యాయామాలు వంటి ఒత్తిడిని తగ్గించే కార్యకలాపాలను ప్రయత్నించండి. అలాగే, తగినంత నిద్ర పొందడం, ఆరోగ్యకరమైన పని-జీవిత సమతుల్యతను కాపాడుకోవడం మరియు ప్రియమైనవారి నుండి మద్దతు కోరడం ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది.

లోతైన శ్వాస వ్యాయామాలను ప్రాక్టీస్ చేయడానికి ప్రతిరోజూ 10 నిమిషాలు కేటాయించండి లేదా మీ ఉదయం లేదా సాయంత్రం దినచర్యలో శీఘ్ర యోగాభ్యాసాన్ని చేర్చడానికి ప్రయత్నించండి.

ఉప్పు ఎక్కువగా వాడుతున్నారా

ఈ సమస్యల భారిన పడే ప్రమాదం

ఇప్పుడున్న జీవనశైలి కారణంగా ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. తినే ఆహారం కారణంగా కూడా అనారోగ్యానికి గురయ్యే వారి సంఖ్య పెరిగిపోతోంది. ఇక మనం ప్రతినిత్యం వంటకాల్లో వాడేది ఉప్పు. చాలా మంది కేవలం రుచి కోసమే పలు వంటకాలను చేసుకుని వాటిని ఆస్వాదిస్తుంటారు.

అయితే చాలా వరకు వంటకాలు ఏవైనా సరే.. ఉప్పు లేకుండా వాటికి రుచి రాదు. ఏ వంటకంలో అయినా సరే.. ఉప్పు తగినంత పడాల్సిందే. అయితే ఉప్పు తగినంత తింటే మన ఆరోగ్యానికి ఏమీ కాదు. కానీ ఉప్పు మోతాదు మించితే మాత్రం మనకు అనారోగ్య సమస్యలు వస్తుంటాయి.

బీపీ, గుండెపోటు, కిడ్నీ సమస్యలు వస్తాయి. ఈ క్రమంలోనే నిత్యం మనం తగినంత మోతాదు కన్నా ఎక్కువ ఉప్పు తింటే మన శరీరం మనకు పలు లక్షణాలను తెలియజేస్తుంటుంది. వాటిని బట్టి మనం ఉప్పు ఎక్కువగా తింటున్నామని తెలుసుకోవాలి. ఆ మేర ఆహారంలో ఉప్పు తగ్గించాలి.

ఉప్పు ఎక్కువగా తింటే ఎక్కువ సార్లు మూత్ర విసర్జన: ఉప్పు ఎక్కువగా తింటే రోజులో మూత్ర విసర్జనకు ఎక్కువ సార్లు వెళ్లాల్సి వస్తుంది. ఉప్పులో ఉండే సోడియంను శరీరం బయటకు పంపేందుకు నీటిని ఎక్కువగా ఉపయోగించుకుంటుంది. అందుకే మనకు తరచూ మూత్రం వస్తుంది. మీకు గనక డయాబెటిస్ లేనట్లయితే, **మూత్రవిసర్జనఎక్కువగా అవుతున్నట్లయితే.** అప్పుడు మీరు ఉప్పు ఎక్కువగా తింటున్నారని అర్థం చేసుకోవాలి. ఆ మేర ఆహారంలో ఉప్పు శాతాన్ని తగ్గించుకుంటే మంచి. లేకపోతే మరిన్ని సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.

శరీరంలో వాపులు: ఉప్పు ఎక్కువగా తినేవారి శరీరంలో వాపులు వస్తాయి. ముఖ్యంగా కాలి మడమ భాగంలో ఉబ్బుతుంది. అక్కడ వేలితో టచ్ చేస్తే చర్మం లోపలికి పోతుంది. దానికి కారణం ఆ భాగంలో నీరు ఎక్కువగా చేరడమే. ఉప్పు ఎక్కువగా తినేవారిలో ఈ సమస్య కనిపిస్తుంది. దీన్నే ఎడిమా అని కూడా అంటారు. ఆహారంలో ఉప్పు తగ్గిస్తే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు.

శరీరంలో నీరు త్వరగా ఆవిరైపోతుంది: ఉప్పు ఎక్కువగా తినేవారి శరీరంలో నీరు త్వరగా అయిపోతుంది. ఫలితంగా డీహైడ్రేషన్ బారిన పడి తలనొప్పి వస్తుంది. కనుక ఆహారంలో ఉప్పు తగ్గించాలి. ముఖ్యంగా ఈ వేసవిలో శరీరం సహజంగానే డీహైడ్రేషన్ బారిన పడుతుంది. ఇక ఉప్పు అధికంగా తింటే త్వరగా డీహైడ్రేషన్ బారిన పడి, తద్వారా ఎండదెబ్బకు గురయ్యే అవకాశం ఉంటుంది. అందుకే ఉప్పు తగ్గిస్తే మంచిదంటున్నారు వైద్య నిపుణులు.

గుప్పెడంత గుండె ఆరోగ్యం కోసం తప్పక తినాల్సిన 5 ఆహారాలు

బ్లూబెర్రీస్: బ్లూబెర్రీస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉన్నందున ఇవి కూడా గుండె జబ్బుల నుంచి మనల్ని రక్షించగలవు. అలాగే బ్లూబెర్రీస్ రక్తపోటును నియంత్రించి, గుండెపోటును నిరోధిస్తాయి.

అవిసె గింజలు: అవిసె గింజల్లో ఒమేగా-3 కొవ్వు అమ్లాలు అధికంగా ఉంటాయి. ఈ విత్తనాలు ఐరన్, మెగ్నీషియం, ఫైబర్‌కి కూడా మంచి మూలం. ఇంకా అవిసె గింజలకు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించే శక్తి ఉన్నందున మీరు పీటిని తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.

సోయాబీన్స్: సోయాబీన్స్‌లో ఒమేగా-3 మాత్రమే కాక నానబెట్టి వండితే టైప్-2 మధుమేహం అదుపులో ఉంటుంది. టైటీయస్సు ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో మధుమేహ రోగులకు మొత్తం గింజలను ఉపయోగించే మూడు సులభమైన మార్గాలను షేర్ చేశారు. ఈ పద్ధతులను అనుసరించడం ద్వారా ఏ వ్యక్తి అయినా తన రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించవచ్చు.

మెంతి గింజలను ఉపయోగించే తొలి మార్గం: మధుమేహ వ్యాధిగ్రస్తులలో మెంతి గింజలను ఉపయోగించడానికి, ఒక టీస్పూన్ మెంతి గింజలను తీసుకుని.. వాటిని ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. మరునటి రోజు ఉదయం, ఈ నీటిని మరిగించి తాగండి. మీరు ఈ నానబెట్టిన మెంతి గింజలను తినగలిగితే, వాటిని నేరుగా మింగండి. ఇన్సులిన్ రెసిస్టెన్స్, పిసిఒఎస్, డయాబెటిస్ ఉన్నవారికి ఈ విత్తనాలను తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది . మధుమేహ వ్యాధిగ్రస్తులు ప్రతిరోజూ ఉదయం ఈ విత్తనాలను తినవచ్చు.

మెంతి గింజలను ఉపయోగించడానికి మరొక మార్గం: మెంతి గింజలను ఉపయోగించడానికి మరొక మార్గం విత్తనాలను మొలకెత్తినవి తినడం. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మీరు వాటిని మొలకెత్తిన మెంతి గింజలను తినవచ్చు. మీరు ఈ మొలకెత్తిన విత్తనాలను పరాటాలు, కాండివిచ్‌లు, సలాడ్‌ల రూపంలో తీసుకోవచ్చు.

మెంతి గింజలను ఉపయోగించడానికి మూడవ పద్ధతి:

మీరు మెంతి గింజలను పొడి రూపంలో కూడా తినవచ్చు. మెంతి గింజలు, చేదు గింజలను పొడిగా కలపండి. వాటి నుంచి పొడిని తయారు చేయండి. ఈ పొడిని ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో 1 టీస్పూన్ తీసుకుంటే మధుమేహం అదుపులో ఉంటుంది.

మెంతి ప్రయోజనాలు: వర్షాకాలం, చలికాలంలో లభించే పచ్చి కూరగాయలలో మెంతులు కూడా ఒకటి. మెంతి ఆకులు తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్‌లు అదుపులో ఉంచి గుండె ఆరోగ్యంగా ఉంచుతుంది. పురుషులలో వంధ్యత్వాన్ని తొలగించడంలో ఈ కూరగాయ చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఇది బరువును నియంత్రిస్తుంది. మెంతులు శరీరంలో మంటను తగ్గిస్తాయి. ఇది దగ్గు, దిమ్మలు, బ్రోన్కైటిస్, తామర నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది.

పోషకాల నిధి: మెంతులు తీసుకోవడం మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ప్రయోజనకరం.. ఎందుకంటే ఇందులో ఉండే ఐరన్, మెగ్నీషియం, కాపర్, విటమిన్ బి6, ప్రోటీన్, యాంటీ ఆక్సిడెంట్లు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయ పడతాయి. అదనంగా, ఇది పిండి పదార్థాలను గ్రహించే కరిగే ఫైబర్ కలిగి ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతుంది.

బరువును అదుపులో ఉంచుతుంది: అధిక బరువు ఉన్నవారు అధిక రక్త చక్కెరతో సమస్యలను కలిగి ఉండవచ్చని చెబుతారు. ఇది ఊబకాయాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. మెంతికూరలో పీచు అధిక మొత్తంలో ఉంటుంది. దీని వల్ల కడుపు చాలా కాలం పాటు నిండుగా ఉంటుంది. అనారోగ్యకరమైన, మసాలా లేదా జంక్ ఫుడ్స్ తినాలనే కోరిక ఉండదు. మెంతి నీరు తాగడం వల్ల బరువు తగ్గుతారు అని చాలా మంది నమ్ముతారు.

మెంతులను తీసుకుంటే డయాబెటిస్ జీవితంలో దగ్గరకు రాదు

మన దేశాన్ని మాత్రమే కాకుండా ప్రపంచ మొత్తాన్ని వణికిస్తున్న భయం.. డయాబెటిస్. మెంతి గింజలు వంటలో ఉపయోగించే వంటగదిలో ఉండే ఘరం మసాలా, మెంతుల చిన్న గింజలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉండే ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. మెంతి గింజలను తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ అదుపులో ఉంటుందని చాలా అధ్యయనాలు చెబుతున్నాయి. టైప్-2 డయాబెటిస్ ఉన్న రోగులకు మెంతి గింజల వినియోగం చాలా ప్రభావవంతంగా ఉంటుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్, ఇంటర్నేషనల్ జర్నల్ ఫర్ విటమిన్ అండ్ న్యూట్రిషన్ రీసెర్చ్‌లో ప్రచురించబడిన 2015 అధ్యయనం ప్రకారం, వేడి నీటిలో నానబెట్టిన మెంతి గింజలను తీసుకోవడం వల్ల షుగరని సులభంగా నియంత్రించవచ్చు.

10 గ్రాముల మెంతి గింజలను నీటిలో నానబెట్టి వండితే టైప్-2 మధుమేహం అదుపులో ఉంటుంది. టైటీయస్సు ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో మధుమేహ రోగులకు మెంతి గింజలను ఉపయోగించే మూడు సులభమైన మార్గాలను షేర్ చేశారు. ఈ పద్ధతులను అనుసరించడం ద్వారా ఏ వ్యక్తి అయినా తన రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించవచ్చు.

మెంతి గింజలను ఉపయోగించే తొలి మార్గం: మధుమేహ వ్యాధిగ్రస్తులలో మెంతి గింజలను ఉపయోగించడానికి, ఒక టీస్పూన్ మెంతి గింజలను తీసుకుని.. వాటిని ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. మరునటి రోజు ఉదయం, ఈ నీటిని మరిగించి తాగండి. మీరు ఈ నానబెట్టిన మెంతి గింజలను తినగలిగితే, వాటిని నేరుగా మింగండి. ఇన్సులిన్ రెసిస్టెన్స్, పిసిఒఎస్, డయాబెటిస్ ఉన్నవారికి ఈ విత్తనాలను తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది . మధుమేహ వ్యాధిగ్రస్తులు ప్రతిరోజూ ఉదయం ఈ విత్తనాలను తినవచ్చు.

మెంతి గింజలను ఉపయోగించడానికి మరొక మార్గం: మెంతి గింజలను ఉపయోగించడానికి మరొక మార్గం విత్తనాలను మొలకెత్తినవి తినడం. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మీరు వాటిని మొలకెత్తిన మెంతి గింజలను తినవచ్చు. మీరు ఈ మొలకెత్తిన విత్తనాలను పరాటాలు, కాండివిచ్‌లు, సలాడ్‌ల రూపంలో తీసుకోవచ్చు.

మెంతి గింజలను ఉపయోగించడానికి మూడవ పద్ధతి:

మీరు మెంతి గింజలను పొడి రూపంలో కూడా తినవచ్చు. మెంతి గింజలు, చేదు గింజలను పొడిగా కలపండి. వాటి నుంచి పొడిని తయారు చేయండి. ఈ పొడిని ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో 1 టీస్పూన్ తీసుకుంటే మధుమేహం అదుపులో ఉంటుంది.

మెంతి ప్రయోజనాలు: వర్షాకాలం, చలికాలంలో లభించే పచ్చి కూరగాయలలో మెంతులు కూడా ఒకటి. మెంతి ఆకులు తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్‌లు అదుపులో ఉంచి గుండె ఆరోగ్యంగా ఉంచుతుంది. పురుషులలో వంధ్యత్వాన్ని తొలగించడంలో ఈ కూరగాయ చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఇది బరువును నియంత్రిస్తుంది. మెంతులు శరీరంలో మంటను తగ్గిస్తాయి. ఇది దగ్గు, దిమ్మలు, బ్రోన్కైటిస్, తామర నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది.

పోషకాల నిధి: మెంతులు తీసుకోవడం మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ప్రయోజనకరం.. ఎందుకంటే ఇందులో ఉండే ఐరన్, మెగ్నీషియం, కాపర్, విటమిన్ బి6, ప్రోటీన్, యాంటీ ఆక్సిడెంట్లు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయ పడతాయి. అదనంగా, ఇది పిండి పదార్థాలను గ్రహించే కరిగే ఫైబర్ కలిగి ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతుంది.

బరువును అదుపులో ఉంచుతుంది: అధిక బరువు ఉన్నవారు అధిక రక్త చక్కెరతో సమస్యలను కలిగి ఉండవచ్చని చెబుతారు. ఇది ఊబకాయాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. మెంతికూరలో పీచు అధిక మొత్తంలో ఉంటుంది. దీని వల్ల కడుపు చాలా కాలం పాటు నిండుగా ఉంటుంది. అనారోగ్యకరమైన, మసాలా లేదా జంక్ ఫుడ్స్ తినాలనే కోరిక ఉండదు. మెంతి నీరు తాగడం వల్ల బరువు తగ్గుతారు అని చాలా మంది నమ్ముతారు.

పాలకూర ఆరోగ్యమే కాదు.. రుచికరం కూడా..

పాలకూర పకోడీ తయారు

పాలకూర పకోడీ తయారీకి కావాల్సినవి: ఉప్పు సరిపడినంత, ఉల్లిపాయ - 2 పెద్దది, పాలకూర - 2 కప్పులు, శనగపిండి - 7 టీస్పూన్లు, ఎర్ర మిరప పొడి - 1 స్పూన్, పసుపు పొడి - 1 స్పూన్, కాల్చిన కొత్తిమీర గింజల పొడి, వాము - ఒక టీ స్పూన్, నూనె, ఒక చిటికెడు బేకింగ్ సోడా

పాలకూర పకోడీలను ఎలా తయారు చేయాలంటే: ఉల్లిపాయను సన్నని ముక్కలుగా కట్ చేసుకోండి. మెత్తగా తరిగిన పాలకూర, ఉల్లిపాయను గ్రాము పిండి, ఉప్పు, ఇతర పొడి సుగంధ ద్రవ్యాలతో కలపండి. పిండిని సరిగా కలపాలి. ఆ పిండిలో ఒక టేబుల్ స్పూన్ వంట నూనె, సరిపడా నీరు కలపాలి. ఇప్పుడు ఇప్పుడు పిండిని చిన్న చిన్న భాగాలుగా తీసుకుని నూనెలో వేయించాలి. మీకు ఇష్టమైన చట్నీతో కలిపి వేడి వేడి పాలకూర పకోడీ కుమ్మేయండి..

పాలకూర తినడం వలన.. ఇన్ఫెక్షన్ ప్రమాదం నుంచి బయటపడొచ్చు. పాలకూరలో విటమిన్ సి, బీటా కెరోటిన్ వంటి పోషకాలు ఉంటాయి. ఇది కాకుండా, ఇందులో ఫొటాషియం, ఫోలేట్ ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి.

ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వ్యాధుల బారి నుంచి రక్షిస్తుంది. పాలకూరలో కాల్షియం కూడా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చడంలో సహాయపడుతుంది. పాలకూరలో మెగ్నీషియం ఉంటుంది.

ఇది మన శరీరాన్ని శక్తివంతంగా ఉంచుతుంది. పాలకూర తినడం వల్ల మన రోగనిరోధక శక్తి బలంగా ఉంటుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. శరీరంలోని టాక్సిన్‌లను తొలగిస్తుంది. మలబద్ధకం సమస్య తొలగిపోతుంది.

అనేక రకాల క్యాన్సర్‌ల పొరడంలో సహాయపడుతుంది. పాలకూరలో ఉండే ఫ్లేవనాయిడ్స్, యాంటీఆక్సిడెంట్లు.. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

తెల్ల గుమ్మడికాయ రసంతో మందుబాబులకు ఇన్ని ప్రయోజనాలా..?

తెల్ల గుమ్మడికాయ.. దాదాపు అందరు చూసే ఉంటారు. ఇంగ్లీష్ లో దీన్ని వైట్ పంప్కిన్ అంటారు. చాలా మంది తెల్ల గుమ్మడికాయ పలు రకాలుగా తింటూ ఉంటారు. కానీ తెల్ల గుమ్మడికాయలో ప్రయోజనాలు చాలానే ఉన్నాయి. తెల్ల గుమ్మడికాయలో విటమిన్లు, మెగ్నీషియం, ఐరన్ మరియు ఫాస్పరస్ అధిక మొత్తంలో ఉంటాయి. మనలో చాలా మందికి మద్యపానం అలవాటు ఉంటుంది. మద్యపానం వలన కాలేయ సంబంధిత వ్యాధులకు లోనవుతుంటారు. అంతేకాకుండా కొంత మంది చిన్న పిల్లల్లలో పోషణ సరిగా లేకపోవటం కారణంగా మెదడు ఎదుగుదల నిలిచిపోతుంది. ఫలితంగా చాలా రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో తెల్ల గుమ్మడికాయ రసం ఎంతో మేలు చేస్తుంది. తెల్ల గుమ్మడికాయ రసం తాగడం వల్ల కలిగి లాభాల గురించి తెలుసుకుందాం.

తెల్ల గుమ్మడికాయ రసం తయారీ విధానం:

ఏదైనా సరే.. తినడానికి,తాగడానికి నవైన విధానం, నవైన సమయం తెలిసి ఉండాలి. అప్పుడే దాని లాభాలను మనం పొందుతాం.తెల్ల గుమ్మడికాయ రసం తాగడం వల్ల శరీరానికి ఎన్నో లాభాలు ఉన్నాయి. కానీ ఈ జ్యూస్ చేసే నవైన విధానం మనకి తెలిసి ఉండాలి. ఈ జ్యూస్ ని చేయడానికి ముందుగా తెల్ల గుమ్మడికాయని తీసుకొని.. దాని పొట్టు తీసిన తరువాత మిక్సీలో వేసి గ్రైండ్ చేసి జ్యూస్ తయారు చేసుకొని తాగాలి.

కాలేయానికి ఉపయోగకరం:

కాలేయంలో వేడి పెరిగినప్పుడు.. పొట్టలో, చర్మం , ఛాతీలో మంట వంటి సమస్యలు ప్రారంభం అవుతాయి. దీని వల్ల మన శరీరం, ముఖంపై మొటిమలు మరియు దద్దుర్లు రావడం ప్రారంభమవుతుంది. అనారోగ్యకరమైన ఆహారం వల్ల కాలేయంలో మురికి పేరుకుపోతుంది. దాని ప్రభావం మన చర్మంపై కూడా కనిపిస్తుంది. ఇలా కాలేయ వీధిలో కలిగే లోపాలను తెల్ల గుమ్మడికాయ రసంతో చెక్ పెట్టొచ్చు.

మెదడుకు చాలా ప్రయోజకరం:

సాధారణంగా మెదడుకు సంబంధించిన సమస్యలు ఉన్నవారికి చిన్నతనం నుండే ఇలాంటి లోపాలు సంక్రమిస్తాయి. దీనికి కారణం చిన్నప్పుడు వారికి లభించాల్సిన పోషణ లభించకపోవడం. కొంత మందిలో అయితే వయస్సుతో పాటు మైగ్రేన్ సమస్య కూడా పెరుగుతుంది, మరికొందరిలో బుద్ధి వల్ల డిప్రెషన్ లోకి వెళ్తారు. మానవ శరీరంలో ఒక కంప్యూటర్ లా పనిచేస్తుంది అవటమే మెదడు. మెదడులో ఎన్నో జ్ఞాపకాలు నిక్షిప్తమై ఉంటాయి. ఈ క్రమంలో మెదడులో తలెత్తే సమస్యల కారణంగా ఆ వ్యక్తి తనకు తానే సమస్యగా తయారు అవుతాడు. ఇలాంటి సమయాల్లో ఈ రసాన్ని క్రమం తప్పకుండా ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగితే మెదడు చురుకుగా మారటమే కాకుండా జ్ఞాపకశక్తి కూడా మెరుగుపడుతుంది.

అనకాపల్లి మార్కెట్ కమిటీని సందర్శించిన సుబ్బారెడ్డి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల రీజియన్ ఇంచార్జ్ వై వి సుబ్బారెడ్డి గురువారం అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ని సందర్శించారు. మార్కెట్ యార్డ్ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అయనకు వైసీపీ రాష్ట్ర యువజన భాగం కార్యదర్శి పలకా రవి, మార్కెట్ కమిటీ చైర్మన్ పలకా యశోద కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆయన వెంట పార్లమెంట్ సభ్యురాలు భీశెట్టి వెంకట సత్యవతి, జిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, మార్కెట్ శాఖ ఏడి రవి కిరణ్మార్కెట్ కమిటీ కార్యదర్శి డి శకుంతల, కమిటీ ఉపాధ్యక్షులు కరక సామినాయుడు, మెంబర్లు నీటి పల్లి లక్ష్మి, మంపల్లి శోభ, బొల్లి శ్యామల, ఈగల నూకరత్నం, దాడి తులసి కుమారి, బొడ్డు అచ్చిరాజు, పిట్ట అప్పలరాజు, తెరపల్లి నాగ సంతోష్ కుమార్, దాడి కుమారుడా కృష్ణ, ఒమ్మి మెధుబాబు, కొణతాల విజయ్ కుమార్, గుండా రమేష్ గుప్తా, గొంతిన శివ, తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

(1) ప్రతిజ్ఞ నం. eT-Central-WAT-37-2023, తేదీ. 11.08.2023

పని పేరు: వాల్తేరు డివిజన్ యొక్క సీనియర్ డివిజనల్ ఇంజనీరు (సెంట్రల్/వాల్తేరు వారి పరిధిలో AT/SKV/ ప్రత్తిపు ద్వారా వెల్డింగ్ పోస్ట్‌ల్స్ 60 KG 90 UTS / 52 KG 90 UTS పట్టలు చేయుట.

సుమారుగా పని విలువలు: ₹ 33,67,752/-, బయానా: ₹ 67,200/-

(2) ప్రతిజ్ఞ నం. eT-Central-WAT-38-2023, తేదీ. 11.08.2023

పని పేరు: వాల్తేరు డివిజన్ యొక్క సీనియర్ డివిజనల్ ఇంజనీరు (సెంట్రల్/వాల్తేరు వారి పరిధిలో AT/SKV/ ప్రత్తిపు ద్వారా వెల్డింగ్ పోస్ట్‌ల్స్ 60 KG R-260 పట్టలు చేయుట.

సుమారుగా పని విలువలు: ₹ 67,96,980/-, బయానా: ₹ 1,35,600/-

పూర్తి వివరాలు చేయు కాలం: (ఆ.సం. 1 కొరకు) 06 (ఆరు) నెలలు & (ఆ.సం. 2 కొరకు) 12 (పన్నెండు) నెలలు.

టెండరు ముగింపు తేదీ & సమయంలో (రెండు పిందర్లకు): 07.09.2017ల 1500 గంటలకు

ఇంటర్నెట్ ద్వారా మాత్రమే పాల్గొను ఇ-టెండర్లు: ఏవిధంగానూ మాన్యువల్‌గా పాల్గొను ఇ-టెండర్లు: పైన పేర్కొన్న వివరాలు మరియు ఇతర వివరాలు కొరకు దయచేసి చూడండి: **http://www.ireps.gov.in** వెబ్‌సైట్ నందు లభ్యమవుతాయి.

సూచన: పిర్యాదులు లేదా సలహాలు ఈ విభాగపు సంబంధించి ఏదైనా మార్పులు/సవరణలు కొరకు లేదా టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరియు పాల్గొనడానికి కోటేషన్‌లో తెరవడానికి ఉపయోగించబడుతుంది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (కాంట్రాక్టింగ్) వాల్తేరు

PR-491-O/23-24

15,000/- లు ముగ్గురికి ఎమ్మెల్యే వాసుపల్లి వితరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వెంటనే స్పందించి మందుల ఖర్చుల నిమిత్తం ఫోన్ పే చేయడం జరిగింది. సదరు వ్యక్తి ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఈ రోజు ఎమ్మెల్యే ద్వారా లబ్ధి పొందిన వారు & వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి జీవితాంతం రుణపడి ఉంటామని సీఎం జగన్ మోహన్ రెడ్డికి & ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు ఎన్ఆర్ఐఎల్ చైర్మన్ & జెనిఎస్ ఇంచార్జ్ కొల్లి సింహాచలం, 38వ్ డివిజన్ ప్రెసిడెంట్ సంకాభక్తుల నన్యాస రావు, ఎన్ఆర్ఐఎల్ ట్రస్టీ బెహరా వెంకటరత్నం, సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ముజీబుఖాన్, మహిళా వార్డ్ ప్రెసిడెంట్ సారిపిల్లి అరుణ, సీనియర్ నాయకులు ఆడివిష్ణు, బేకి ప్రసాద్, బాల్జి, తిత్తి కృష్ణ, సీమన్ క్రీను, ఎండాడ సురేష్, క్రీనివాస్ రావు, మాధురి, సాగర్, ఆదినారాయణ, అరుగుల రాజు, రామరాజు, వైస్సార్సీపీ కార్యకర్తలు, సచివాలయం కన్వినర్స్, గృహసారదులు తదితరులు హాజరయ్యారు.

21వ వార్డ్ లో పర్యటించిన గౌరవ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గురువారం ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ 21 వార్డ్‌లో సుడిగాలి పర్యటన చేపట్టారు. వార్డ్ లో మసీదు నుంచి మెంటల్ హాస్పటల్ వరకు, చినవాల్తేర్ కుడలి నుంచి సీబీఐ వరకు జరుగుతున్న తారు రోడ్డు పనులను పరిశీలించారు. జీవీఎంసీ అధికారులు మరియు రోడ్ కాంట్రాక్టర్ తో స్వయంగా మాట్లాడి నాణ్యత లో ఎలాంటి రాజీ పడకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఎన్నికల సమయంలో 21 వార్డ్ లో ఇచ్చిన హామీలు నెరవేర్చామని , మిగిలి వున్న పనులు త్వరలో శంకుస్థాపన జరుగుతాయని తెలిపారు. వార్డ్ లో అద్దంలా రోడ్లు వున్నాయని, ఇంకా ఏమైనా మిగిలి వుంటే వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జీవీఎంసీ డీఈ ప్రసాద్, ఏ ఇ సత్యనారాయణ, వార్డ్ అధ్యక్షులు రవి కుమార్, వైసీపీ పెద్దలు చంద్ర మౌళి, కాశీ, విజయ్, నరేష్, శేఖర్, పాల్గొన్నారు.

విలేకరిపై దాడికి నిరసనగా పరవాడలో ర్యాలీ

పరవాడ,(విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ విశాలాంధ్ర విలేకరి పల్లి వెంకటరమణపై దాడికి నిరసనగా పరవాడలో ప్రజా సంఘాలు జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శాంతి భద్రతలకు తీవ్ర విఘాతం కలిగిస్తున్న పల్లా అప్పారావుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని స్థానిక డిప్యూటీ తహసీల్దార్ భూషణంకు అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంఘ నాయకులు మాట్లాడుతూ పరవాడ మండలంలో పెద ముసిడివాడ భూ కుంభకోణాలు, అక్రమ గ్రావెల్ తవ్వకాలకు అడ్డాగా మారిపోయిందని విమర్శించారు. భూ గ్రావెల్ మాఫియా అడ్డుగా వార్తల రాస్తున్న విలేకరులపై దాడులకు తెగబడుతున్నారని, పీకిర రాజకీయ పోలీస్ అండదండలు ఉండటంతో తిరిగి అక్రమ కేసులు బనాయిస్తున్నారని దుయ్యబట్టారు. తక్షణమే పెదముసిడివాడలో జరుగుతున్న భూ అక్రమాలపై రెవెన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకొని అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. పరవాడ డి.ఎస్.పి తగు విచారణ జరిపి విలేకరి పై పెట్టిన అక్రమ కేసును తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పెద ముసిడివాడ సర్పంచ్ కుమారుడిని రక్షించుకునేందుకు తనను విలేకరి అసభ్య పదజాలంతో దూషించినట్లు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. సంఘటన పెదముసిడివాడ నట్ స్టేషన్ వద్ద జరిగితే, సర్పంచ్ ఇంటి వద్ద జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడం, పోలీసులు కొమ్ము కాయడం దురదృష్టకరమన్నారు. తక్షణమే రెవెన్యూ అధికారులు పెదముసిడివాడలో జరుగుతున్న భూ కుంభకోణాలు, గ్రావెల్ దందాలపై చర్యలు తీసుకొని కాపాడాలన్నారు. విలేకరిపై తప్పుడు కేసు బనాయించిన వారిపై పరవాడ డిఎస్పి తగు విచారణ జరిపి మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ కింద కేసు ఎత్తివేయాలి అన్నారు, లేకుంటే జర్నలిస్ను సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. న్యాయ పోరాటానికి సిద్ధమవుతామన్నారు. సీటు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ పెద ముసిడివాడ శాంతి భద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని జర్నలిస్ట్లపై జరిగిన దాడి సంఘటన రుజువు చేస్తుందన్నారు. జర్నలిస్ట్లపై అమానుష దాడికి పాల్పడిన పల్లా అప్పారావుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాయపరెడ్డి రాజానాయుడు మాట్లాడుతూ ప్రజానమస్యలపై పోరాడుతున్న వ్యక్తులపై అధికార పార్టీ నాయకులు దాడులకు తెగబడటం తగదన్నారు. పెదముసిడివాడలో పల్లా అప్పారావు దాష్టికాలు అనేక బహిరంగం అవుతున్న పోలీసులు అదువు చేయకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. పెదముసిడివాడ సంఘటనపై జిల్లా ఎస్పి, జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

50 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక నియోజకవర్గం లో పెదగంట్యాడ 75 వ వార్డు దుర్గవానిపాలెం ఎస్సీ కాలనీలో గాజువాక నియోజవర్గ శాసనసభ్యులు చేతుల మీదగా 50 లక్షల రూపాయలతో మినీ కళ్యాణ్ మండపం నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గవానిపాలెం ఎస్సీ కాలనీకి గతంలో 20 లక్షల రూపాయలతో సామాజిక భవన నిర్మాణానికి కోసం నిధులు కేటాయించడం జరిగిందని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకాలు పేదవాడికి అందే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ యొక్క 75 వ వార్డులో అభివృద్ధి బాటలోకి ఇప్పుడు దాకా 11 కోట్ల రూపాయలతో అభివృద్ధి బాటలో చేయడం జరిగిందని చెప్పారు.

ఈ యొక్క కార్యక్రమంలో దుర్గవాణి పాలెం గ్రామ ప్రెసిడెంట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట్యాడ గురుమూర్తి, , 75 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ పులి భూసి లక్ష్మీబాయి, 75 వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

అటవీ హక్కు చట్టాలను తుంగలో తొక్కుతున్న ప్రభుత్వం

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): అటవీ హక్కు చట్టాలను ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవుల శేఖర్ ఆరోపించారు. అంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి ప్రధమ జిల్లా మహాసభ గురువారం నర్సీపట్నంలో ఎస్టీవో హోమ్‌లో జరిగింది. అంతకు ముందు శ్రీకన్య జంక్షన్ నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో అవుల శేఖర్ మాట్లాడుతూ అటవీ హక్కు చట్టాలను తుంగలో తొక్కుతున్నారన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. గిరిజనులపై ప్రేమ లేదన్నారు. కేంద్రంలో మోదీ పరిపాలనలో పేదవాడి జీవితం మరింత చిద్రం అయిందన్నారు. ఉపాధి కూలీలకు పనిముట్లు ఇవ్వలేదన్నారు. ఈ సభలో వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు శివలంక కొండలరావు, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మాకిరెడ్డి రామునాయుడు, సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బాలేపల్లి వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ రాజాన దొరబాబు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ రావు వెంకటజగ్గారావు, మహిళా సమాఖ్య అనకాపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బండుల సుబ్బలక్ష్మి, సిపిఐ నర్సీపట్నం పట్టణ కార్యదర్శి కామ్రేడ్ జి.గురుబాబు, సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అణుకు గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తాం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కోటపురట్ల మండలం అణుకు గ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. ఆయన అణుకు గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలో అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సరిగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వైద్యం అందుతున్నదా ఫ్యామిలీ డాక్టర్ వస్తున్నారా అని ఆరా తీశారు. ఇబ్బందికరమైన గర్భవతులు ఎవరైనా ఉన్నారా అని అడిగారు. గ్రామస్తులు చెప్పిన విషయాలపై స్పందించిన కలెక్టర్ అంగన్వాడి భవనం మరమ్మతులు చేయిస్తామని, టెలిఫోన్ సిగ్నల్ వచ్చేటట్లు చేస్తామని, తాగునీటి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. గ్రామంలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు బాగున్నాయని కితాబిచ్చారు. ప్రభుత్వ గృహాలు నిర్మించుకునే 10మంది లబ్ధిదారులకు నిర్మాణ సామగ్రి తరలించే సదుపాయం కల్పిస్తామన్నారు. ప్రజలు రోడ్డు గురించి కలెక్టర్ ను అడుగుగా ఆ ప్రాంతం అటవీ భూమి కావున గ్రావెల్ తో నడక మార్గం ఏర్పాటు చేస్తామన్నారు. రేషన్ వాహనం 5 కి మీ దూరం వరకు వస్తున్నదని అక్కడి నుండి ధోలీలో సరుకు తీసుకొస్తున్నామని తెలియజేయగా ఇంటి వద్దకే రేషన్ వచ్చేలా చర్యలు చేపడతామన్నారు. పర్యటనలో ఆర్డీవో జయరాం తాసిల్దార్ జానకమ్మ డి ఎల్ డి ఓ ఉదయశ్రీ ఎంపీడీవో సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థుల ఆశల వారధి... ట్రైబల్ యూనివర్శిటీ

విజయనగరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి వచ్చిన ప్రాజెక్టుల్లో ప్రధానమైనది గిరిజన విశ్వవిద్యాలయం. వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలను, గిరిజన ప్రజల ఆశలను తీర్చుతూ కార్యరూపం దాల్చిన ఈ ప్రాజెక్టు పవిత్ర పర్వదినం వరలక్ష్మి వ్రతం రోజున పట్టాలెక్కుతోంది. అచ్చమైన గిరిజన ప్రాంతంలో రూపుదిద్దుకుంటున్న విశ్వ విద్యాలయం నిర్మాణానికి, ఇతర వసతుల కల్పనకు ప్రతిపాదించిన 561.91 ఎకరాల భూసేకరణ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. దీనికి గాను రాష్ట్ర ప్రభుత్వం రూ.37.45 కోట్లు కేటాయించింది. సహజ సిద్ధమైన చెరువులు, నీటి గుంతలు పోగా నిర్మాణానికి అనువైన 519 ఎకరాల భూమిని జూలై ఆఖరి తేదీన యూనివర్శిటీ యాజమాన్యానికి జిల్లా యంత్రాంగం అప్పగించింది. ఇటీవల కురుపాం సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి త్వరలోనే జిల్లాకు మళ్లీ వస్తాను.. అని చెప్పినట్లుగానే ఈ నెల 25వ తేదీన జిల్లాకు వస్తున్నారు. ఆయన చేతుల మీదుగా జరగనున్న శంకుస్థాపన మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చకచకా సాగిపోతున్న తరుణంలో దేశంలోనే రెండో గిరిజన విశ్వ విద్యాలయ విశేషాలపై కథనం.

అప్పుమైన గిరిజన ప్రాంతంలోనే...

ముందుగా రెల్లిలో ప్రతిపాదించినప్పటికీ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాలూరు నియోజకవర్గంలోని అచ్చమైన గిరిజన ప్రాంతంలోనే కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. ఇక్కడి ప్రజల ఆకాంక్షలకు... ఆశయాలకు అద్దం పట్టింది. ఈ మేరకు డిప్యూటీ కలెక్టర్ హోదాలోని అధికారులు భూసేకరణ ప్రక్రియలో ఆహర్నిశలు శ్రమించి ఓ కొలిక్కి తీసుకొచ్చింది. శుక్రవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన జరగనున్న క్రమంలో ఎన్నో ఏళ్ల నాటి కల సాకారమవుతుందనే సంతోషం అటు గిరిజనులు, ఇటు మైదాన ప్రాంత ప్రజల్లో వ్యక్తం అవుతోంది. యావత్తు దేశంలోనే రూపుదిద్దుకుంటున్న రెండో గిరిజన వర్సిటీ కావటం విశేషం.

రెండు మండలాల పరిధిలో భూసేకరణ...

విశ్వ విద్యాలయం నిర్మాణానికి సంబంధించి మెంటాడ, దత్తిరాజేరు మండలాల పరిధిలో సేకరించిన భూమిలో దాదాపు 80 శాతం ప్రభుత్వ భూమే ఉండటం గమనార్హం. మెంటాడ మండలం చినమేడపల్లి పరిధిలో 155.44 ఎకరాలు, దత్తిరాజేరు మండలం మర్రివలస పరిధిలో 391.17 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదే. రెండు గ్రామాల రైతులకు చెందిన జిరాయితీ భూమి 67.30 ఎకరాలు మాత్రమే ఉంది. మొత్తం భూమిలో 42.88 ఎకరాలు చెరువులు, నీటి గుంతల రూపంలో ఉన్నట్లు రెవెన్యూ అధికారులు చెప్పారు. సహజ సిద్ధంగా ఉన్న చెరువులను, నీటి గుంతలను అలాగే ఉంచి నిర్మాణాలు చేపడతారని అధికారులు పేర్కొన్నారు. 2023 జూన్ మాసంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.265 ప్రకారం భూసేకరణ, నష్ట పరిహారపు చెల్లింపు ప్రక్రియను పూర్తి చేసినట్లు అధికారులు వివరించారు.

డి. పట్టాదారులకు కూడా పరిహారం...

చినమేడపల్లి, మర్రివలస గ్రామాలకు చెందిన 99 రైతులు 67.30 ఎకరాల భూమిని అప్పగించగా ప్రభుత్వం రూ.10.47 కోట్ల పరిహారం చెల్లించింది. మంత్రి బొత్స సత్యనారాయణ చొరవతో డి. పట్టాదారులైన 279 మందికి కూడా ప్రభుత్వం రూ.13.92 కోట్లు పరిహారం అందించింది. అలాగే ఎలాంటి హక్కు పత్రాలు లేకుండా అనుభవదారులైన రైతులకు కూడా రూ.5.58 కోట్లు చెల్లించటం గమనార్హం. అర్హత కలిగిన ఏ ఒక్క రైతుకు నష్టం కలగకుండా.. విద్యా శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ సహకారం, చొరవతో నిర్ణీత సమయంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసినట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. మొత్తం భూసేకరణ ప్రక్రియ, ఇతర అవసరాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ.37.45 కోట్లు కేటాయించింది. ఇందులో ఇప్పటికే భూములిచ్చినవిన రైతు సోదరులకు రూ.30.57 కోట్లు పరిహారం కింది చెల్లించింది.

2019 నుంచే తాత్కాలిక భవనాల్లో తరగతులు

శాశ్వత నిర్మాణాలకు కాస్త సమయం పడుతుందన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఆంధ్ర విశ్వ విద్యాలయం భవనాల్లో 2019 నుంచే తాత్కాలిక తరగతులు ప్రారంభమయ్యాయి. మొత్తం 13 డిపార్ట్‌మెంట్లు ఏర్పాటు కాగా 14 రకాల కోర్సుల్లో బోధన అందజేస్తున్నారు. యూనివర్శిటీ కార్యకలాపాల నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం రెండు విడతల్లో రూ.834.83 కోట్లు మంజూరు చేస్తే ఉత్తర్వులు జారీ చేసినట్లు యూనివర్శిటీ యాజమాన్యం వివరుల చేసిన ప్రగతి నివేదికలో పేర్కొంది. ఇప్పటికే వివిధ కోర్సుల్లో సుమారు 385 మంది విద్యార్థులు చదువు కొనసాగిస్తున్నారు. శాశ్వత భవనాలు అందుబాటులోకి వస్తే ఇతర కార్యకలాపాలను విస్తృతం చేయనున్నట్లు ఇటీవల నిర్వహించిన విలేకరుల సమావేశంలో యూనివర్శిటీ పీసీ ప్రకటించారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

విశ్వ విద్యాలయం ఏర్పాటులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసింది. మాస్టర్ ప్లాన్ లో భాగంగా 519 ఎకరాల్లో గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్ను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటారు. మొత్తం 561 ఎకరాల్లో సహజ సిద్ధంగా ఏర్పడిన చెరువులను, కాలువలను అలాగే ఉంచి సుందరీకరణ చేయనున్నట్లు యాజమాన్యం తెలిపింది. యూనివర్శిటీకి అనుసంధానంగా ఎన్.హెచ్.-26 నుంచి సుమారు వాలుగు కి.మీ. పొడవునా ఆరు లేన్ల రహదారి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దీనికి గాను రూ.16 కోట్లు ఖర్చు చేయనున్నారు. అలాగే నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా రూ.48 లక్షలతో 250 కె.వి.ఎ., 500 కె.వి. సామర్థ్యం కలిగిన రెండు హైపవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నారు. మరోక రూ.12 లక్షలతో 220 కె.వి. సామర్థ్యంతో కూడిన విద్యుత్ టవర్లను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేశారు. కేవలం తాగునీటి వసతుల కోసం రూ.7 కోట్లు ఖర్చు చేస్తుండటం గమనార్హం. ప్రాథమికంగా మౌలిక వసతులు కల్పించేందుకు రూ.23.61 కోట్లు ఖర్చు చేస్తున్నారంటే రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటుకు ఎంత ప్రాధాన్యత ఇస్తుందో అర్థం చేసుకోవచ్చు. మౌలిక వసతులు, నష్ట పరిహారం చెల్లింపు, ఇతర అవసరాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.58.49 కోట్ల వరకు వెచ్చిస్తుండటం గమనార్హం.

అందరి సహకారంతో సాగుపుగా ప్రక్రియ

అనుకున్న సమయానికి భూమిని అప్పగించటంలో అధికారులు తీవ్ర కృషి చేశారు. చినమేడపల్లి, మర్రివలస గ్రామాల రైతులు కూడా సానుకూలంగా స్పందించి పూర్తి సహకారం అందించారు. ఎలాంటి సమస్యలు లేకుండా ప్రక్రియను సజావుగా నిర్వహించారు. అధికారులు, కింది స్థాయి సిబ్బంది, రైతులు అందించిన సహకారం అభినందనీయం. అర్హత కలిగిన రైతులందరికీ నిబంధనల ప్రకారం నష్ట పరిహారం చెల్లించారు. చెట్లకు సంబంధించి అలాగే అస్సెస్ట్ భూములు కలిగిన వారికి కూడా పరిహారం అందిస్తాం. మెంటాడ మండలం చినమేడపల్లి వద్ద ఆగస్టు 25వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరగనున్న శంకుస్థాపనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన చేపట్టాం.

యాదవులు ఒకరికొకరు గౌరవించుకోవాలి

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): యాదవులు ఒకరినొకరు గౌరవించుకొంటూ కలిసిమెలసి ఐక్యతతో ఉండి మిగిలిన వారికి ఆదర్శప్రాయంగా నిలవాలని తెలుగు యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోక లోవరాజు యాదవ్ పిలుపునిచ్చారు. నర్సీపట్నం మున్సిపాలిటీ కొత్తపేది శ్రీవేణుగోపాల స్వామి ఆలయం వద్ద యాదవ సంఘం టౌన్ అధ్యక్షులు ఒమ్మి నూకరాజు యాదవ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన లోవరాజు మాట్లాడుతూ యాదవులు ఒకరికొకరు గౌరవించుకుంటూ నర్సీపట్నం సంఘాన్ని అనకాపల్లి జిల్లాలోని ముందంజలో ఉండడానికి కృషి చేయాలన్నారు. దీనికి తమ వంతు సహకారం కూడా అందిస్తామన్నారు. పార్టీలకతీతంగా యాదవులు ఉండాలని సంఘానికి వచ్చినవారి అందరూ ఐక్యతతో పని చేయాలని పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లాలోని యాదవ సంఘంకు ప్రత్యేక స్థానం కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. ఐకమత్యత అనేది కొన్ని సందర్భాలలో మాత్రమే తెలుస్తుందని దానికి ఉదాహరణగా గతంలో జరిగిన కొన్ని సంఘటనలను ఆయన వివరించారు. యాదవులు కలిసిమెలసి ఉండితే మిగిలిన కులాల వారి దగ్గర కూడా మంచి పేరు వస్తుందన్నారు. తెలుగు యాదవ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఈగల వెంకట అప్పారావు(పెద్దాలో బంకు అప్పారావు) మాట్లాడుతూ గత నెలలో విజయవాడలో నిర్వహించిన భారత చైతన్య యోజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ తలపెట్టిన సభకు విశేష ఆదరణ లభించిందని, కొత్తవేది నుంచి కూడా అధిక సంఖ్యలో యాదవులు హాజరయ్యారన్నారు. ఇటీవల కాలంలో చదువుకున్న యాదవ కులస్తుల పిల్లలకు ఉద్యోగాలు కల్పించే దిశగా మెగా జాబ్ మేళా రామచంద్ర యాదవ్ ఏర్పాటు చేయనున్నారు. అర్హులైన పిల్లలందరూ ఉద్యోగాలు సాధించేవిధగా కృషి చేయాన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని యాదవులు పోటీ చేసి అన్ని చోట్ల వారి గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. యాదవ సంఘం రాష్ట్ర నాయకులు వంశి నర్సింగ్‌రావు మాట్లాడుతూ యాదవుల ఐక్యతతోనే ఏదైనా సాధించగలమన్నారు. దీనికి ముందు తెలుగు యాదవ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన లోవరాజు, అప్పారావులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొర్ర నాగేశ్వరరావు, సీలాది విజయ్, యలమంచిలి శ్రీను, ఒమ్మి మహేష్‌కుమార్, వియ్యపు అప్పారావు, బర్ల గోవింద, ఈగల రమణ, ఒమ్మి రాము, కన్నబాబు, తాతబాబు, ఎలమంచిలి గణేష్, వియ్యపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యువతలో నైపుణ్యాలకు స్కిల్ డవలప్ మెంట్ ఇనిస్టిట్యూట్ కృషి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దేశ ఆర్థిక ప్రగతిలో యువతను భాగస్వామ్యం చేయాలంటే వారిలో నైపుణ్యాలను పెంచాలన్న ఆలోచనతో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్.పి.సి.ఎల్) విశాఖలోని స్కిల్ డవలప్ మెంట్ ఇనిస్టిట్యూట్ (ఎస్.డి.ఐ) ద్వారా 19 వేలకు పైగా యువతకు శిక్షణ ఇచ్చిందని ఎస్.డి.ఐ. డైరక్టర్ అర్వాద్ వెల్లడించారు. భారత ప్రజాసంబంధాల సంఘం (పి.ఆర్.ఎస్.ఐ) విశాఖ శాఖ గురువారం తేది.24.08.2023న నిర్వహించిన కార్యక్రమంలో ఆయన భారతదేశ యువతలో నైపుణ్యాభివృద్ధి అంశంపై ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్.డి.ఐ ద్వారా 10 వ తరగతి ఉత్తీర్ణులైన వారికి, ఐ.టి.ఐ. అర్హత గల వారికి శిక్షణ ఇచ్చామన్నారు. హైడ్రో కార్బన్ రంగం, గ్రీన్ ఎనర్జీ, ట్రావెల్ టూరిజం సహా 24 రకాల ఉద్యోగాలకు సిద్ధం అయ్యేవిధంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. త్వరలో ఉత్తరాంధ్రలోని కళాశాలల విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చే ఉద్దేశ్యంలో ఉన్నామని తెలిపారు.

కార్యక్రమానికి హెచ్.పి.సి.ఎల్. కార్పొరేట్ కమ్యూనికేషన్స్ విభాగం అధిపతి. పి.ఆర్.ఎస్.ఐ. విశాఖ శాఖ ఛైర్మన్ ఎమ్.కె.వి.ఎల్. నరసింహం అధ్యక్షత వహించగా పి.ఆర్.ఎస్.ఐ. విశాఖ శాఖ ఛైర్మన్ డాక్టర్ పి.ఎల్.కె.మూర్తి మాట్లాడుతూ ప్రపంచంలో యువజనాభా అధికంగా ఉన్న దేశాలలో భారత్ మొదటి స్థానంలో ఉందన్నారు. యువతలో నైపుణ్యాలను పెంచడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఇంజనీరింగ్ వంటి వృత్తి విద్యలు పూర్తి చేసినా ఉద్యోగాలు రాకపోవడానికి యువతలో నైపుణ్యాలు లేకపోవడమే కారణమన్నారు. ప్రభుత్వం చేపట్టిన శిక్షణలో యువత ప్రయోజనం పొందాలని సూచించారు.

కార్యక్రమంలో భాగంగా విశాఖ నగరపాలక సంస్థ ప్రజాసంబంధాల అధికారి నాగేశ్వరరావు చేస్తున్న కృషిని అభినందిస్తూ సన్మానించారు.

కార్యక్రమంలో పి.ఆర్.ఎస్.ఐ. దక్షిణ భారత ఉపాధ్యక్షుడు యు.వి.శర్మ,కార్యదర్శి ఎ.గోవిందరావువివిధ ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల ప్రజా సంబంధాల అధికారులు పాల్గొన్నారు.

శ్రావణ వరలక్ష్మి వ్రత విధానం

శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించాలి. ఆ రోజున వీలుకాకపోతే తరువాత వచ్చే శుక్రవారాలలో కూడా ఈవ్రతాన్ని చేయవచ్చును.

శ్రీ వరలక్ష్మి వ్రతానికి కావలసిన పూజ సామగ్రి

పసుపు 100 గ్రాములు, కుంకుమ100 గ్రాములు. ఒక చిన్న గంధం, విభూతిపుడి,పూల దండలు - 6, తమల పాకులు -30 వక్కలు, పంద గ్రాముల శ్రీగంధం, 50 గ్రాముల అగరువత్తులు, కర్పూరము - 50 గ్రాములు, 30 రూపాయి నాణాలు, ఒక తెల్ల టవల్, జాకెట్ ముక్కలు, మామిడి ఆకులు, ఒక డజన్ అరటిపండ్లు, ఇతర ఏదు రకాల పండ్లు, అమ్మవారి పోట్, కలశం, కొబ్బరి కాయలు, తెల్లదారము లేదా పసుపు రాసిన కంకణం 2, స్వీట్లు, బియ్యం 2 కిలోలు, కొద్దిగా పంచామృతం లేదా అపుపాలు, దీపాలు, గంట, హారతి ప్లేటు, స్పూన్స్, ట్రేలు, ఆవు నెయ్యి లేదా నువ్వుల నూనే, వత్తులు, అగ్గిపెట్టె, గ్లాసులు, బౌల్స్.

వ్రత విధానం: వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించే రోజున ఉదయాన్నే లేచి తలస్నానం చేసి ఇంటిని శుభ్రం చేసుకోవాలి. ఇంట్లోని పూజా మందిరంలో ఒక మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఈ మండపంపై బియ్యపు పిండితో ముగ్గువేసి కలశం ఏర్పాటుచేసుకోవాలి. అమ్మవారి ఫొటో అమరుచుకోవాలి. పూజాసామగ్రిని అంతా సిద్ధం చేసుకోవాలి. తోరణాలు ముందుగానే సిద్ధం చేసుకునిఉంచాలి. ఆకతలు, పసుపు గణపతిని సిద్ధంగా ఉంచుకోవాలి.

కావలసినవి : పసుపు, కుంకుమ, వాయనం ఇవ్వడానికి అవసరమైన వస్తువులు, ఎరటి రవికె వస్త్రం, గంధము, పూలు, పండ్లు, ఆకులు, వక్కలు,కంకణం కట్టుకోవడానికి దారం, బెంకాయలు, దీపపు కుందులు, ఐదు వత్తులతో హారతి ఇవ్వడానికి అవసరమైన వంచహారతి దీపాధారనుకొన్నయ్, కర్పూరం, ఆగరువత్తులు, బియ్యం,శనగలు మొదలైనవి.

కంకణం ఎలా తయారుచేసుకోవాలి: తెల్లటి దారాన్ని ఐదు లేక తొమ్మిది పోగులు తీసుకుని దానికి పసుపురాసుకోవాలి. ఆ దారానికి ఐదు లేక తొమ్మిది పూలు కట్టి ముడులు వేయాలి. అంటే ఐదు లేక తొమ్మిది పోగుల దారాన్ని ఉపయోగించి ఐదు లేక తొమ్మిదో పువ్వులతో ఐదులేక తొమ్మిది ముడులతో తోరలను తయారు చేసుకుని పీఠం వద్ద ఉంచి పుసాలు, పసుపు, కుంకుమ, అక్షతలు వేసి,కంకణాన్ని పూజించి ఉంచుకోవాలి.ఆ విధంగా కంకణాన్ని తయారు చేసుకున్న తరువాత పూజకు సిద్ధంకావాలి.

శ్రీ గురుభ్యోన్నమః

శ్లో॥ ఆగమార్థంతు దేవానాం, గమనార్థంతు రక్షసాం
కుర్మ ధ్దంతూరాం తత్ర, దేవతాహ్వాన లాంఛనం॥

(ఈ శ్లోకము చెప్పుచూ గంట వాయించ వలెను)

శ్లో ॥ఓం శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్॥

ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోప శాన్తయే॥

(పసుప్రులగుటకు ఈ క్రింది మంత్రముతో 3 సార్లు తలపై నీరు చల్లుకోవలెను)

అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాం గతోపివా ।
యస్మరేత్పుణ్డరీకాక్షం సబాహ్యాభ్యన్తర శుచిః
పుణ్డరీకాక్ష । పుణ్డరీకాక్ష । పుణ్డరీకాక్ష ।

ఆచమ్యం : - 1. ఓం కేశవాయ నమః। (జలపానము చేయవలయును) నీరు చేతిలో పోసుకుని త్రాగాలి 2.ఓం నారాయణాయ నమః। (జలపానము చేయవలయును) 3.ఓం మాధవాయ నమః। (జలపానము చేయవల యును) 4.ఓం గోవిందాయ నమః ।(ఎడమ అరచేతి ప్రక్షాళనము) 5.ఓం విష్ణవే నమః। (కుడి అరచేతి ప్రక్షాళనము)

6ఓం మధుసూదన నాయ నమః (బొటన వేలితో ఎడమ నుండి కుడికి పై పెదవి తడుపుట) 7 ఓం త్రివి క్రమ యనమః। (బొటన వేలితో ఎడమ నుండి కుడి కింది పెదవి తడుపుట) 8. ఓం వామనాయ నమః। (శిరమున జలము ప్రొక్షించుకొనుట) 9. ఓం శ్రీధరాయ నమః। (శిరమున జలము ప్రొక్షించుకొనుట) 10. ఓం హృషీకేశాయ నమః ।(ఎడమ అరచేత పై జలము ప్రొక్షించుకొనుట) 11. ఓం పద్మనాభాయ నమః। (రెండు పాదము పై జలము ప్రొక్షించుకొనుట) 12. ఓం దామొదరాయ నమః। (శిరమున పై మార్జనము) 13. ఓం సంకర్షణా యనమః। (పది ప్రేళ్ళు మడిచి మొదళ్ళతో గడ్డము నుంచికుట) 14. ఓం వాసుదేవాయ నమః। (ఎడమ ముక్కు) 15. ఓం ప్రద్యుమ్నాయ నమః। (కుడి ముక్కు) 16. ఓం అనిరుద్ధాయనః। (ఎడమ కన్ను) 17. ఓం పురుషోత్త మాయ నమః। (కుడి కన్ను) 18. ఓం అధోక్షజాయ నమః। (ఎడమ చెవి) 19. ఓం నారసింహాయ నమః। (కుడి చెవిని బొటనవ్రేలు, ఉంగరపు వ్రేళ్లతో స్పృశించుట) 20. ఓం అచ్యుతాయ నమః। (నాభిని బొటన వ్రేలు, చిటికెన వ్రేళ్లతో స్పృశించుట) 21. ఓం జనార్దనాయ నమః (అరచేతిని హృదయముసకు ఆనించ వలయును) 22. ఓం ఉపేంద్రాయనమః। (కుడిచేతిని శిరస్సును తాకవలయును) 23. ఓం హరయే నమః । (ఎడమ భుజమును తాకవలయును) 24. ఓం శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః। (కుడి భుజమును తాకవలయును)

ఉద్ధరన్తు భూతలాచాచాः పైత్ర భూమిభారకాः
ఏతేషాం మవిరోధేన బ్రహ్మకర్మసమారభే ॥

(జలమును చెతిచ్రేత్ర దురక నుండి క్రిందికి విడువవలెను.) అక్షతలు వెనుక చల్లుకొన వలయును. కుడిచేతిలో నానిక (ముక్కు) పట్టుకుని - ఓం భూः ఓం భువः ఓం సువः ఓం మహः ఓం జనः ఓం తపः ఓగ్ం సత్యం ఓం తత్సవితుర్వరేణ్యం । ఓం భర్గోదేవ స్యధీమహిः ధియోయోనः ప్రచోదయాత్ । ఓ మాపో జ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువ స్సువరోమ్. (గాలిని పీల్చి విడువ వలెను) మమ । ఉపాత్త దురితక్షయ ద్వారా, శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం, శుభే శోభన ముహూర్తే శ్రీ మహావిష్ణో రాజ్ఞయా । ప్రవర్తమానస్య । అద్యబ్రహ్మణ ः ॥ ద్వితీయ పరార్ధే శ్వేత వరహకల్పే వైవస్వతమన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూ ద్వీపే భరత వర్ష భరత ఖండే , మేరో దక్షిణ దిగ్భాగే, శ్రీ శైలస్య ఈశాన్య ప్రదేశే, కృష్ణ/గంగ మధ్యదేశే, స్వగృహే, సమస్త దేవతా గోబ్రాహ్మణ గురుపరంప సన్నిధౌ, అ స్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన శ్రీ శోభకృత్ నామ సంవత్సరే, దక్షిణాయనే, వర్షఋుతువే, శ్రావణమాసే, శుక్లపక్షే, దశమి తిథౌ శుక్రవాసరే, మూల నక్షత్ర యుక్త శుభయోగే, శుభకరణే , ఏవంగుణవిశేష విశిష్టాయాం శుభతిథౌ శ్రీమతి పేరు, గోత్రము, వెన్నపలయును. నామధేయుతి ఆస్మాకం సపకుటుంబానాం,యజమానస్య: క్షేమ, స్థైర్య, ధైర్య, విజయ, అభయ, ఆయారారోగ్య, ఐశ్వర్యాభివృద్ధ్యర్థం, ధర్మార్థ, కామ, మోక్ష, చతుర్విధ, ఫల పురుషార్థ సిద్ధ్యర్థం, సర్వాభీష్ట ఫల సిద్ధ్యర్థం, సత్సంతాన, సౌభాగ్య శుభఫల వాప్త్యర్థం శ్రీ వరలక్ష్మీ దేవతా ముద్దిశ్య శ్రీ మహాలక్ష్మీ దేవతా ప్రీత్యర్థం భవిష్య దుత్తరపురాణ కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షొడశోపచార శ్రీ మహాలక్ష్మీ పూజాం కరిష్యే. తదంగత్వేన కలశ పూజాం కరిష్యే.

గణపతి పూజ:-

ఆచొ నిర్విఘ్నేన వ్రత పరిసమాప్త్యర్థం గణపతి పూజాం కరిష్యే. వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమప్రభ, నిర్విఘ్నం కురుమేదేవ సర్వ కార్యేషు సర్వదా? ఆగచ్చు వరసిద్ధ వినాయక, అంబికా ప్రియనందన, పూజాగృహాణ సుముఖ, నమస్తే గణనాయక గణపతిపై అక్షతలు చల్లాలి. యధాశక్తి షొడశోపచార పూజ చేయాలి.

ఓం సుముఖాయ నమః , ఓం ఏకదంతాయ నమః , ఓం కపిలాయ నమః , ఓం గజకర్ణికాయ నమః , ఓలంబోదరాయ నమః , ఓం వికటాయ నమః, ఓం విఘ్నరాజాయ నమః, ఓం గణాధిపాయ నమః, ఓంధూమకేతవే నమః, ఓం పత్రకుండాయ నమః, ఓం గణాధ్యక్షాయ నమః, ఓం ఫాలచంద్రాయ నమః, ఓం గజానానాయ నమః, ఓం శూర్పకర్ణాయ నమః, ఓం హేరంబాయ నమః, ఓం స్కందపూర్వజాయనమః, ఓం శ్రీ మహాగణాధిపతయే నమః నానావిధ పరిమళపుత్ర పుష్పాణి సమర్పయామి ఆంటూ స్వామిపై పుష్పాలు ఉంచాలి. ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ధూపం ఆఘ్రాపయామి ఓం శ్రీ మహాగణాధిపతయే నమః దీపం దర్శయామి. స్వామినిరా ముందు పళ్ళుగానీ బెల్లాన్ని గానీ నైవేద్యంగా పెట్టాలి. ఓం భూర్భువస్సువः తత్సవితుర్వరేణ్యం, భర్గోదేవస్య ధీమహి ధియోయోనः ప్రచోదయాత్!!

ఏటిని నివేదన చుట్టూ జల్లుతూ ... సత్యం త్వర్తేన పరిషించామి, అమృతమస్తు, అమృతో పస్తరణమసి... ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓంవ్యానాయస్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం బ్రహ్మణే స్వాహాగుడ నహితపల నివేదనం సమర్పయామి, మధ్యే మధ్యే పానీయం సమర్పయామి (నీటిని వదలాలి).

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః తాంబూలం సమర్పయామి, తాంబూలా నంతరం ఆచమనంసమర్పయామి. (కర్పూర వీలిచిని నీరాజనం ఇవ్వాలి) ఓం శ్రీ మహాగణాధిపతయే నమః కర్పూర నీరాజనం సమర్పయామి నీరాజనానంతరం ఆచమనీయం సమర్పయామి! ఆనేన మాయా చరిత గణపతి అర్చనేన భగవతः సర్వాత్మకः శ్రీ గణపతిర్వేవత సుప్రీత సుప్రసన్న వరదాభవతు! మమ యిష్టకామ్యార్థ సిద్ధిరస్తు!!

వినాయకునికి నమస్కరించి పూజ చేసిన అక్షతలు తలమీద వేసుకోవాలి.ఈ విధంగా మహాగణపతి పూజను ముగించిన అనంతరం వరలక్ష్మీ వ్రతాన్ని ప్రారంభించాలి.

కలశపూజ: కలశస్య ముఖే విష్ణు కంఠే రుద్రసమాశ్రితాः మూలేతత్ర స్థితే బ్రహ్మ మధ్యే మాతృగణ: స్థితాः కుక్షౌసప్తసాగరస్సర్వే సప్తద్వీపా వసుంధరా. ఋగ్వేదోథ యజుర్వేదో స్సామవేదో అథర్వణ: అంగైశ్చే సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాः ఆయాంతు గణపతి పూజార్థం దురితక్షయకారకాः గంగేచ యమునైవ గోదావరి నరస్వత్తి నర్మదే సింధూ కావేరి జలేస్మిన్ సన్నిధింకురు అంటూ శ్లోకాన్ని చదివి కలశంలోని నీటిని పుప్పంతో ముంచి భగవంతుడిపైన పూజాద్రవ్యాలపైన పూజ చేస్తున్నవారు తలపైన చల్లుకోవాలి.

అర్ఘాంగపూజ:- పువ్వులు లేదా అక్షతలతో కలశానికి పూజ చేయాలి. చంపలాయి నమः - పాదౌ పూజయామి, చపలాయి నమः - జానునీ పూజయామి, పీతాంబరాయైనమः - ఉరుం పూజయామి, మలవాసినైనమः - కటిం పూజయామి, పద్మాలయాయైనమः -నాభిం పూజయామి, మదనమాత్రేనమः - స్తనౌ పూజయామి, కంబుకంఠ్యై నమः- కంఠంపూజయామి, సుముఖాయైనమः - ముఖంపూజయామి, సునేత్రాయైనమः - నేత్రౌపూజయామి, రమాయైనమः - కర్ణౌ పూజయామి, కమలాయైనమः - శిరः పూజయామి, శ్రీవరలక్ష్మ్యైనమः - సర్వాణ్యంగాని పూజయామి.

(ఆ తరువాత పుష్పాలతో అమ్మవారిని అష్టోత్తర శతనామాలతో పూజించాలి)

శ్రీ వరలక్ష్మీ అష్టోత్తర శతనామావళి :- ఓం ప్రకృత్తై నమः ఓం వికృత్తై నమः ఓం విద్యాయై నమः ఓం సర్వభూత హితప్రదాయై నమः ఓం శ్రద్ధాయ్యై నమः ఓం విభూత్తై నమः ఓం సురభై నమः ఓంపరమాత్మికాయై నమः ఓం వాచ్యై, నమः ఓం పద్మాలయాయై నమः ఓం శుచయే నమः ఓంపద్మాయై నమः ఓం స్వధాయ్యై, నమः ఓం సుధాయై నమः ఓం ధన్యాయై నమः ఓంహిరణ్మయి నమः ఓం లక్ష్మ్యై, నమः ఓం నిత్యపుష్టాయై నమः ఓం విభావర్యై,నమः ఓం అదితి నమः ఓం దిత్యై, నమः ఓం దీప్తాయై, నమः ఓం వసుధారిణ్యై నమः ఓం కమలాయై, నమः ఓం కాంతాయై నమः ఓంకామాక్షి నమः ఓం క్రోద సంభవాయై నమः ఓం అనుగ్రహ ప్రదాయై నమः ఓంబుద్ధ్యై నమः ఓం అనఘాయై నమः ఓం హరివల్లభాయై నమः ఓం అశోకాయై నమः ఓంఅమృతాయై నమः ఓం దీప్తాయై నమः ఓం భవ్యనీయే నమः ఓం విష్ణుపత్న్యై, నమः ఓంలోకశోకవినాశిన్యై నమः ఓం ధర్మనిలయాయై నమः ఓం కరుణాయ్యై, నమः ఓంలోకమాత్రే నమः ఓం పద్మప్రియాయై నమः ఓం పద్మహస్తాయ్యై, నమः ఓంపద్మాక్షి నమः ఓం పద్మసుందర్యై నమः ఓం పద్మోద్భవాయ్యై నమः ఓంపద్మముఖియై నమः ఓం పద్మనాభప్రియాయై నమः ఓం రమాయ్యై, నమः ఓంపద్మమాలాధరాయై నమः ఓం దేవ్యై, నమः ఓం పద్మిన్యై, నమः ఓం పద్మ గంధిన్యైనమः ఓం పుణ్యగంధాయై నమः ఓం సుప్రసన్నాయై నమः ఓం ప్రసాదాభిముఖియై నమः ఓం ప్రభావ్యై, నమः ఓం చంద్రవదనాయై నమः ఓం చంద్రాయ్యై, నమः ఓంచంద్రసహోదర్యై నమः ఓం చతురుభాయై నమः ఓం చంద్ర రూపాయై నమः ఓంఇందిరాయై నమः ఓం ఇందుశీతలాయై నమः ఓం ఆహ్లాదజనన్యై నమः ఓం పుష్ట్యైనమः ఓం శివాయై నమः ఓం శివకర్యై నమः ఓం సత్యై నమः ఓం విమలాయై నమः ఓం విశ్వజనన్యై నమः ఓం దారిద్ర నాశిన్యై నమः ఓం ప్రీత పుష్కరిణ్యైనమः ఓం శాంత్యై నమः ఓం శుక్లమాలాంబరాయై నమः ఓం శ్రియై నమः ఓంఖాస్యనై నమः ఓం బిల్వ నిలయాయ్యై, నమः ఓం వరారోహాయై నమः ఓం యశస్వినైనమः ఓం వసుంధరాయై నమः ఓం ఉదారాంగాయై నమः ఓం హరిణై నమः ఓంహేమమాలినై నమः ఓం ధనధాన్యకై నమः ఓం సిద్ధ్యై, నమः ఓం స్త్రైణసౌమ్యాయై నమः ఓం శుభప్రదాయై నమः ఓం నృపవేశగతానందాయై నమः ఓంవరలక్ష్మి నమः ఓం వసుప్రదాయై నమः ఓం శుభాయ్యై నమः ఓంహిరణ్యప్రాకారాయై నమः ఓం సముద్రతనయాయై నమः ఓం జయాయ్యై, నమः ఓంమంగళాదేవై నమः ఓం విష్ణవక్షస్థల స్థితాయై నమः ఓం ప్రసన్నాక్ష్యై,నమः ఓం నారాయణసమాశ్రితాయై నమः ఓం దారిద్ర ధ్వంసిన్యై నమः ఓంసర్వోపద్రవ వారిణ్యై, నమः ఓం నవదుర్గాయ్యై నమः ఓం మహాకాళి నమः ఓంబ్రహ్మవిష్ణుశివాత్మికాయ్యై నమः ఓం త్రికాలజ్ఞానసంపన్నాయ్యై నమः ఓంభువనేశ్వర్యై నమः

కంకణపూజ :-

కంకణాన్ని అమ్మవారి వద్ద పెట్టి అక్షతలతో ఈ క్రింది విధంగా పూజ చేయాలి. కమలాయైనమః - ప్రథమగ్రంథిం పూజయామి, రమాయ్యైనమः - ద్వితీయ గ్రంథింపూజయామి, లోకమాత్రేనమः - తృతీయ గ్రంథింపూజయామి, విశ్వజననై,నమः - చతుర్థగ్రంథింపూజయామి, మహాలక్ష్మ్యై, నమः - పంచమగ్రంథిం పూజయామి, క్షీరాబ్ధి తనయాయ్యై నమः - షష్ఠమ గ్రంథిం పూజయామి, విశ్వసాక్షిణ్యై, నమः - సప్తమగ్రంథిం పూజయామి, చంద్రసోదర్యై,నమः - అష్టమగ్రంథిం పూజయామి, శ్రీ వరలక్ష్మ్యై నమः - నవమగ్రంథిం పూజయామి. ఈ కింది శ్లోకాలు చదువుతూ తోరం కట్టుకోవాలి బద్ధాయ దక్షిణేహస్తే నవసూత్రం శుభప్రదం పుత్రపౌత్రాభివృద్ధించ మమ సౌభాగ్యం దేహిమే రమే వ్రత.

కథా ప్రారంభం : శౌనకాది మహర్షులను ఉద్దేశించి సూత మహాముని ఇలా చెప్పారు. మునులారా! ప్రీతుల సౌభాగ్యదాయకమైన వ్రతమును ఒక దానిని వరమ శివుడు పార్వతికిచెప్పారు. లోకోపకారం కోరి ఆ వ్రతాన్ని గురించి మీకు తెలియజేస్తాను,శ్రద్ధగా వినండి.

పరమేశ్వరుడు ఒకరాడు తన భస్మసింహాసనముపై కూర్చుని ఉండగా నారదమహర్షి ఇంద్రాది దిక్పాలకులు స్తుతి స్తోత్రములతో పరమశివుడ్ని కీర్తిస్తు న్నారు.

ఆమహత్తర ఆనంద సమయంలో పార్వతీదేవి పరమేశ్వరుడ్ని ఉద్దేశించి నాథా! ప్రీతుల సర్వ సౌభ్యములు పొంది పుత్ర పౌత్రాభివృద్ధిగా తరించుటకు తగిన వ్రతం ఒకదానిని చెప్పండి అని అడిగింది. అందుకా త్రినేత్రుడు దేవీ! నీవు కోరిన విధంగా స్త్రీలకు సకల శుభాలు కలిగించే వ్రతం ఒకటి ఉన్నది.అది వరలక్ష్మీవ్రతం.దానిని శ్రావణమాసంలో రెండవ శుక్రవారం నాడు ఆచరించాలని చెప్పాడు.

అప్పుడు పార్వతీదేవి...దేవా! ఈ వరలక్ష్మీ వ్రతాన్ని ఆదిదేవతలు ఎవరుచేశారు?ఈ వ్రతాన్ని ఎలా చేయాలో వివరంగా చెప్పండని కోరింది.కాత్యాయనీ...పూర్వకాలంలో మగధ దేశంలో కుండినము అనే పట్టణం ఒకటి ఉండేది. ఆపట్టణం బంగారు కుడ్యములతో రమణీయంగా ఉండేది. ఆ పట్టణంలో చారుమతి అనే ఒకబ్రాహ్మణ స్త్రీ ఉండేది. ఆమె సుగుణవతి. వినయ విధేయతలు, భక్తిగౌరవాలు గలయోగ్యురాలు. ప్రతిరోజూ ప్రాతఃకాలాన నిద్రలేచి భర్త పాదాలకు నమస్కరించు కుని,ప్రాతఃకాల గృహకృత్యాలు పూర్తిచేసుకుని అత్తమామలను సేవించు కుని మితంగాసంభాషిస్తూ జీవిస్తూ ఉండేది.

వరలక్ష్మి సాక్షాత్కారం : వరలక్ష్మి వ్రతానికి ఆదిదేవతయైన వరలక్ష్మీదేవి ఒకనాటి రాత్రి సమయంలో చారుమతికి కలలో సాక్షాత్కరించింది. ఓ చారుమతీ...ఈ శ్రావణమొర్మము నాటికి ముందువచ్చే శుక్రవారం నాడు నన్ను పూజించు. నీవు కోరిన వరాలు, కానుకలనుఇస్తానని చెప్పి అంతర్ధానమైంది. చారుమతి సంతోషిం. "హే జనని! నీకృపా కటాక్షములు కలిగినవారు ధన్యులు. వారు సంపన్నులుగా, విద్వాంసులుగా మన్నులను పొందుతారు. ఓ పావని! నా పూర్వజన్మ సుకృత వల్ల నీ దర్శనం నాకు కలిగింది అని పరిపరివిధాల వరలక్ష్మీదేవిని స్తుతించింది.

అంతలోనే చారుమతి మేల్కొని అదంతా కలగా గుర్తించి తన కలను భర్తకు అత్తమామలకు తెలిపేసింది. వారు చాలా సంతోషించి చారుమతిని వరలక్ష్మీవ్రతాన్ని చేసుకోమని చెప్పారు. ఊరిలోని ముత్తైదువలు చారుమతి కలను గురించిని వారు కూడా పొద్దున ముందు రాబోయే శ్రావణ శుక్రవారం కోసం ఎదురుచూడడాగారు.శ్రావణ శుక్రవారం రోజున పట్టణంలోని స్త్రీలందరూ ఉదయాన్నే లేచి తలస్నానం చేసి పట్టుపుట్రాలు ధరించి చారుమతి గృహానికి చేరుకున్నారు.

చారుమతి తన గృహంలో మండపం ఏర్పాటు చేసి ఆ మండపంపై బియ్యంపోసి పంచ పల్లవాలైన రావి, జువ్వి, మర్రి, మామిడి, ఉత్తరేణి మొదలైన ఆకులతో కలశం ఏర్పాటు చేసి వరలక్ష్మీదేవిని సంకల్ప విధులతో

సర్వమాంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధికే
శరణ్యే త్రయంబకే దేవి నారాయణి నమోస్తుతే
!!

అంటూ ఆహ్వానించి ప్రతిష్టించింది.

అమ్మవారిని షొడశోపచారాలతో పూజించారు. భక్త, భోజ్యాలను నివేదించారు. తొమ్మిది పోగుల కంకణాన్ని చేతికి కట్టుకున్నారు.ప్రదక్షిణ నమస్కారాలు చేశారు.

మొదటి ప్రదక్షిణ చేయగానే కాలి గజ్జెలు ఘల్లు ఘల్లున మ్రోగాయి. రెండవ ప్రదక్షిణ చేయగానే చేతులకు నవరత్న ఖచిత కంకణాలు గరగర మెరవసాగాయి.మూడవ ప్రదక్షిణ చేయగా అందరూ సర్వా భరణ భూషితులయ్యారు. వారు చేసిన వరలక్ష్మి వ్రతం ఫలితంగా చారుమతి గృహంలో పాటు అష్టఐశ్వర్యాలతో ఇతర స్త్రీల ఇళ్లు కూడా ధన, కనక, వస్తు వాహనాలతో నిండిపోయాయి.ఆయా స్త్రీల ఇళ్ల నుండి గజశరగరభ వాహనములతో పచ్చి వారిని ఇళ్లకుతీసుకెళ్లారు.

వారంతా మార్గమధ్యంలో చారుమతిని ఎంతగానో పొగుడుతూ ఆమెకు వరలక్ష్మి దేవి కలలో సాక్షాత్కరించి అనుగ్రహించగా ఆమె వరలక్ష్మి వ్రతంతో మనల్ని కూడా భాగ్యవంతులను చేసిందని ప్రశంసించారు.

వారంతా ప్రతి సంవత్సరం వరలక్ష్మి వ్రతం చేసి సకల సౌభాగ్యంతో నిరినంపదలు కలిగి సుఖ జీవనంతో గడిపి ముక్తిని పొందారు.

మునులారా శివుడు పార్వతికి ఉపదేశించిన ఈ వరలక్ష్మివ్రత విధానాన్ని సవివరంగా మీకు వివరించాను. ఈ కథ విన్నాను ఈ వ్రతం చేసినను ఈ వ్రతం చేసినవ్వుడు మనినా కూడా సకల సౌభాగ్యాలు, సిరినింపదలు, ఆయుర్దారోగ్యైశ్వర్యాలు కలిగుతాయని సూత మహాముని శౌనకాది మహర్షులకు చెప్పారు.ఈ కథ విని ఆక్షతలు శిరసుపై వేసుకోవాలి. ఆ తరువాత ముత్తైదువులకు తాంబూలాలు పసుపు బొట్టు ఇవ్వాలి. అందరికీ తీర్థప్రసాదాలు ఇచ్చి పూజ చేసిన వారు కూడా తీర్థ ప్రసాదాలు తీసుకోవాలి.అమ్మవారికి పెట్టిన నైవేద్యాన్ని తినేయాలి,రాత్రి ఉపవాసం

శ్రావణమాసం సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ చీరల పంపిణీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రావణమాసం, వరలక్ష్మి వ్రతం సందర్భంగా, వివేకానంద సంస్థకు నిరంతరం సేవలందిస్తున్న మహిళా సభ్యులకు, వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్, సి.ఎం.ఎ. జహీర్ అహ్మద్ చీరలు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ, అలుపెరగని నిరంతరం సంస్థకు సేవలు అందిస్తూ, 'సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న మహిళా సభ్యులను అభినందిస్తూ, వారు ఎప్పుడు సంతోషంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సత్తిబాబు, సంస్థ మహిళ సభ్యులు సుజాత, రత్న, నాగమణి, భవాని, రాణి, సావిత్రి, అచ్యుత, కనకమహాలక్ష్మి మొదలైన వారు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో కాల్పుల కలకలం.. హోటల్ మేనేజర్ దుర్మరణం

హైదరాబాద్: హైదరాబాద్‌లో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. నగర పరిధిలోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దేవేందర్ గౌడ్ అనే వ్యక్తిపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తుపాకీతో కాల్పులు జరిపి పరారయ్యారు. మదీనాగూడలో జరిగిన ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన దేవేందర్‌ను ఘటనాస్థలంలోని స్థానికులు ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో ప్రాణాలు వదిలారు. విషయం తెలుసుకుని ఘటనాస్థలానికి చేరుకున్న మాదాపూర్ డీసీపీ సందీప్, మియాపూర్ పోలీసులు అక్కడ 6 తూటాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కాల్పుల్లో మరణించిన దేవేందర్‌ను ఘటనాస్థలంలోనే ఉన్న కిన్నెర గ్రాండ్ సందర్శిని హోటల్ జనరల్ మేనేజర్‌గా గుర్తించారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే దేవేందర్‌పై దాడి చేసినవారు మొత్తం ఐదు రౌండ్ల కాల్పులు జరిపారని, మృతుడు వెస్ట్ బెంగాల్ రాజధాని కోల్‌కతాకు చెందిన వ్యక్తి అని పోలీసులు గుర్తించారు. దేవేందర్ హోటల్ నుంచి ఇంటికి వెళ్ళే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌పై హెల్మెట్ పెట్టుకుని వచ్చి అతనిపై కాల్పులు జరిపారని, కాల్పుల కోసం కంట్రీ మేడ్ పిస్టల్‌ని ఉపయోగించారని పోలీసులు పేర్కొన్నారు. అలాగే దేవేందర్ 6 నెలలుగా కిన్నెర గ్రాండ్ సందర్శిని హోటల్‌లో జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడని, అతనిపై కాల్పులు జరిపిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని మియాపూర్ పోలీసులు తెలిపారు.

ద్వి వార్షిక నగరు మంజూరు కింద జిల్లాలో 12,653 మందికి రూ. 57.9 కోట్ల లబ్ధి



విజయనగరం: నవరత్నాలు-ద్వి వార్షిక నగదు మంజూరు కార్యక్రమం ద్వారా జిల్లాలో 12,653 మందికి రూ. 57.98 కోట్ల మేర లబ్ధి చేకూరింది. వివిధ సంక్షేమ పథకాలకు అర్హత ఉండి నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోలేకపోవడం, బ్యాంకు ఖాతా వివరాలు సరిగా లేకపోవడం తదితర కారణాల వల్ల మిగిలిపోయిన వారికి నవరత్నాలు-ద్వి వార్షిక నగదు మంజూరు కార్యక్రమం ద్వారా లబ్ధి మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి.. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ నుంచి రాదాత్ విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్సీ రఘురాజు, గ్రామీణాభివృద్ధి, విద్య, బీసీ సంక్షేమం, సాంఘిక సంక్షేమం తదితర శాఖల అధికారులు, వివిధ ప్రాంతాల లబ్ధిదారులతో కలిసి వర్చువల్‌గా హాజరయ్యారు. బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదును జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం కలెక్టర్ నాగలక్ష్మి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి పథకాల లబ్ధిదారులు, విద్యార్థులకు రూ. మెగా చెక్కు ను అందజేశారు.

కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కళ్యాణ చక్రవర్తి, బీసీ సంక్షేమ శాఖ అధికారి యశోధన రావు, వివిధ శాఖల అధికారులు, పథకాల లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు.

అర్హత ఉండి లబ్ధిపొందని వారందరికీ నవరత్నాలు అమలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రవ్యాప్తంగా అర్హులై ఉండి వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి గురువారం ఉదయం ప్రారంభించారు. డిసెంబర్ 2022 నుండి జూలై 2023 వరకు అమలైన సంక్షేమ పథకాలు సాంకేతిక, ఇతర కారణాలతో లబ్ధిపొందని 2 లక్షల 62 వేల 169 మంది అర్హులకు రూ.216.34 కోట్లను బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమచేశారు. వీరితో పాటు కొత్తగా 2022 డిసెంబర్ నుండి 2023 జూలై వరకు అర్హులైన మరో ఒక లక్ష 49వేల 875 మందికి పింఛన్లు, 4వేల 327 మందికి ఆరోగ్యశ్రీ కార్డులు, 2లక్షల 312 మందికి రేషన్ కార్డులు, 12వేల 69 మందికి ఇళ్ల పట్టాలను కూడా నేడు జగనన్న ప్రభుత్వం అందిస్తున్నట్లు చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సోషల్ ఆడిట్ కోసం గ్రామ,వార్డ సచివాలయాల్లో లబ్ధిదారుల జాబితాలను ప్రదర్శించి, పారదర్శకతతో పంపిణీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఎక్కడా లంచాలకు తావులేకుండా కుల,మత,వర్గ,పార్టీల వివక్షకు తావులేకుండా, కేవలం అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ నూటికి నూరు శాతం సంతృప్తి స్థాయిలో అమలుచేసే దిశగా పథకాల లబ్ధిని అందిస్తున్న ప్రభుత్వం మనదన్నారు.

జిల్లాస్థాయిలో ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయ పీడియో సమావేశ మందిరంలో వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున మాట్లాడుతూ నవరత్నాల్లో భాగంగా సంక్షేమ పథకాలు అర్హత కలిగి లబ్ధిపొందని లబ్ధిదారులకు జిల్లాలో 7వేల 14మంది లబ్ధిదారులకు రూ.8.84 కోట్లు జమచేస్తున్నట్లు చెప్పారు. ఇందులో అమ్మఒడి పథకం క్రింద ఒక్కొక్క లబ్ధిదారునికి రూ.15 వేలు చొప్పున 593 మందికి రూ 88.95 లక్షలు, చేదోడు పథకం క్రింద ఒకొక్కరికి రూ.10వేలు వంతున 2వేల 668మంది లబ్ధిదారులకు రూ.2.66 కోట్లు, ఇబిని నేస్తం క్రింద రూ.15వేలు చొప్పున 241 మందికి రూ.36.00 లక్షలు, మత్స్యకార భరోసా క్రింద రూ.10వేలు చొప్పున 11 మందికి రూ 11.00 లక్షలు , వనతి దీవెన పథకం క్రింద 1,293 మంది లబ్ధిదారులకు రూ.1.12 కోట్లు, విద్యా దీవెన క్రింద 2,194 మందికి రూ.3.78 కోట్లు, వ్యవసాయం క్రింద 14 మంది లబ్ధిదారులకు రూ.70 వేలు లబ్ధిదారుల వ్యక్తిగత ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. అనంతరం నమూనా చెక్కును ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు ఈ సందర్భంగా కలెక్టర్ అందజేశారు.

భీమిలి నియోజకవర్గం మూలకుద్దు గ్రామానికి చెందిన కుర్ర కళ్యాణ్ మాట్లాడుతూ తమకు రావల్సిన 3వ విడత అమ్మఒడి ఆగిపోయిందని, సచివాలయంలో తెలియజేస్తే వారు లోపాలను సరిచేసి నేడు పథకం అందేలా చేసారని తెలియజేసారు. జగనన్న ప్రవేశపెట్టిన పథకాల వల్ల తాము ఎంతో లబ్ధి పొందుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు మంచి పౌష్టికాహారం అందిస్తున్నారని చాలా ఆనందంగా ఉందన్నారు.

జాలరిపేటకు చెందిన మద్దు కోమల మాట్లాడుతూ తన బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం అవ్వలేనందున 4వ విడత అమ్మఒడి రాలేదని, వాలంటీర్ ద్వారా లోపాలను సరిచేసి ఈరోజు పథకాన్ని అందుకున్నట్లు చెప్పారు. తన భర్తకు మత్స్యకార భరోసా క్రింద రూ.10,000 వచ్చిందన్నారు. తన అత్తగారికి ప్రతి నెల 1వ తేదిన వాలంటీరు ఇంటివద్దకు వచ్చి పింఛను అందిస్తున్నారని, ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలిపారు.

ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జె.సుభద్ర, జివియంసి కమీషనర్ సిహం సాయికాంత్ వర్మ, గాజువాక నియోజకవర్గ శాసనసభ్యురాలు తిప్పల నాగిరెడ్డి, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, వార్డు,గ్రామ సచివాలయాల జిల్లా ఇంచార్జ్ పూర్ణిమ దేవి, ఇతర అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రిగోజిన్ మృతి ఘటన

రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై తిరుగుబాటు చేసి ఆపై వెనక్కి తగ్గిన ప్రైవేటు సైన్యం వాగ్నర్ గ్రూపు అధినేత యెవ్‌గని ప్రిగోజిన్ (62) మరణంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన ప్రయాణించిన ఎంబ్రేర్ లీగస్ 600 ఎగ్జిక్యూటివ్ జెట్ కుప్పకూలిన విషయం తెలిసిందే. అయితే, ప్రమాదానికి 30 సెకన్ల ముందు వరకూ ఈ విమానంలో ఎలాంటి సాంకేతిక సమస్య తలెత్తలేదని ఫ్లైట్ ట్రాకింగ్ డేటా ప్రకారం తెలుస్తోంది. చివరి క్షణాల్లో ఆ విమానం ఒక్కసారిగా కుప్పకూలినట్లు నమోదారం.

ఫ్లైట్‌రాడార్ 24 సమాచారం ప్రకారం.. "బుధవారం సాయంత్రం 6.11 గంటల సమయంలో ఎంబ్రేర్ లీగస్ 600 నుంచి ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్‌కు ట్రాన్స్‌మిటింగ్ పొజిషన్ డేటా ఆగిపోయింది. అయితే, జెట్ నుంచి మరో 9 నిమిషాల పాటు మిగతా సమాచారం బదిలీ అయ్యింది. విమానం 28వేల అడుగుల ఎత్తులో ఉంది. అక్కడి నుంచి ఎత్తు క్షణానికోసారి వేగంగా మారిపోయింది. ఒక దశలో 30వేల అడుగుల ఎత్తుకు వెళ్లింది. కేవలం 30 సెకన్లలోనే విమానం 28వేల అడుగుల ఎత్తు నుంచి 8వేల అడుగులకు పడిపోయింది. ఆ తర్వాత కొద్ది సెకన్లకే విమానం కుప్పకూలింది.

విమాన ప్రమాదంలో ప్రిగోజిన్ మృతి!

ఫ్లైట్ రాడార్24 ప్రతినిధి పెట్‌చెనిక్ మాట్లాడుతూ.. "ఈ ప్రమాదం క్షణాల్లో జరిగిపోయింది. విమానం ఉన్నట్టుండి నిలుపుగా కిందకు వచ్చింది. 30 సెకన్ల ముందు వరకు కూడా ఈ విమానంలో సమస్య ఉన్నట్లు ఎలాంటి సంకేతాలు రాలేదు" అని తెలిపారు. పొగలు వెలువరిస్తూ విమానం వేగంగా కిందకు వచ్చి కూలిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

వాగ్నర్ సహ వ్యవస్థాపకుడు కూడా మృతి..

ఈ విమానం ప్రమాదంలో ప్రిగోజిన్‌తో సహా మొత్తం 10 మంది దుర్మరణం చెందినట్లు రష్యా ఫెడరల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీ వెల్లడించింది. ఇందులో ఏడుగురు ప్రయాణికులు, ముగ్గురు సిబ్బంది ఉన్నారు. వారి పేర్లను విడుదల చేసింది. ప్రిగోజిన్‌తో పాటు, వాగ్నర్ గ్రూప్ సెకండ్-ఇన్ కమాండ్ దిమిత్రి ఉత్కిన్ కూడా ఈ ఘటనలో మృతిచెందినట్లు తెలుస్తోంది. ఈ ప్రైవేటు జెట్ విమానం మాస్కో నుంచి సెయింట్ పీటర్స్‌బర్గ్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఇప్పటివరకు 8 మృతదేహాలను గుర్తించారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు రష్యా ప్రకటించింది.

ప్రమాద సమయంలో పుతిన్ ఎక్కడ?

ప్రిగోజిన్ ప్రయాణిస్తున్న విమానానికి ప్రమాదం జరిగిన సమయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ కుర్స్క్ ప్రాంతంలో ఉన్నట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. రెండో ప్రపంచ యుద్ధంలో కుర్స్క్ పోరాటం 80వ వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారని తెలిపాయి. అంతకుముందు బ్రిక్స్ సదస్సుల్లో ఆయన వర్చువల్‌గా ప్రసంగించారు. పశ్చిమ దేశాల మొదలుపెట్టిన యుద్ధాన్ని ముగించేందుకే తాము ఉక్రెయిన్‌లో సైనిక చర్య ప్రారంభించినట్లు పుతిన్ సమర్థించుకున్నారు.

ప్రిగోజిన్ స్వీయ మరణ వారెంట్ ఇది: ఉక్రెయిన్

కాగా.. ఈ ప్రమాదంపై ఉక్రెయిన్ స్పందిస్తూ ఇది అధ్యక్షుడు పుతిన్ పనే అని ఆరోపించింది. "ప్రిగోజిన్ మరణాన్ని చూస్తుంటే.. పుతిన్ ఎవరిని క్రిమించరు అనే విషయం స్పష్టమవుతోంది. లుకాషెంకో విచిత్ర హామీలు, పుతిన్‌పై నమ్మకం ఉంచి ఆ రోజు ప్రిగోజిన్ రాజీ ఒప్పందంపై సంతకం చేశారు. ఇప్పుడు అదే అతడి మరణ వారెంట్‌గా మారింది" అని ఉక్రెయిన్ అధ్యక్ష సలహాదారు మిఖైల్ పొడొలిక్ ఆరోపించారు.

ఆగస్టు 2023 ఎక్స్‌ఛేంజ్ కార్నివాల్‌ను ప్రారంభించిన స్కోడా ఆటో ఇండియా

విజయవాడ, (విశాఖ సమాచారమ్): కార్నివాల్ ఇబ్బందులు లేని, సింగిల్ విండో డ్రైవ్-ఇన్-డ్రైవ్-అవుట్ సౌకర్యాన్ని నిర్ధారిస్తుంది.

ఎక్స్‌ఛేంజ్ సపోర్ట్ 4 సంవత్సరాల వరకు కాంప్లిమెంటరీ సర్వీస్ ప్యాకేజీని అందిస్తుంది స్కోడా కొనుగోలు మరియు మార్పిడికి ఆగస్టు ఉత్తమ నెల అని ఈ సపోర్ట్ నిర్ధారిస్తుంది.

మోడల్ అప్‌టేట్లు మరియు కస్టమర్ సర్వీస్ కార్యక్రమాలను కొనసాగిస్తూ, స్కోడా ఆటో ఇండియా ఆగస్టు 2023 ఎక్స్‌ఛేంజ్ కార్నివాల్‌ను ప్రారంభించింది. ఈ కార్నివాల్ కొత్త స్కోడా కార్లను సొంతం చేసుకున్న వారి అనుభవాన్ని మరింత మెరుగుపరచడానికి కస్టమర్-స్నేహపూర్వక ఒప్పందాలు, డిస్కౌంటులు మరియు సర్వీస్, నిర్వహణ. మరియు వారంటీ ప్యాకేజీలను కలిగి ఉంది.

స్కోడాను కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులకు విలువను మరియు గొప్ప యాజమాన్య అనుభవాన్ని అందించడమే ఎక్స్‌ఛేంజ్ కార్నివాల్ లక్ష్యం. ఆగస్ట్ 2023 ఎక్స్‌ఛేంజ్ కార్నివాల్ వినియోగదారులకు అద్భుతమైన మరియు అధిక విలువ కలిగిన కార్ల కొనుగోలు మరియు ఎక్స్‌ఛేంజ్ అనుభవాన్ని కొన్ని చక్కని నిర్వహణ మరియు వారంటీ ప్యాకేజీలతో కలిగి ఉండేలా చేస్తుంది, ఇది వినియోగదారులు సజావు యాజమాన్య అనుభవంతో స్కోడా కార్లను ఆస్వాదించడాన్ని కొనసాగించేలా చేస్తుంది.

ఎక్స్‌ఛేంజ్ కార్నివాల్ కింద, స్కోడా ఆటో ఇండియా రూ. 60,000 వరకు ప్రయోజనాలను మరియు రూ. 70,000 వరకు కార్పొరేట్ ప్రయోజనాలను అందిస్తుంది. ఒక కస్టమర్, వారు కోరుకున్నట్లయితే, వారి ప్రస్తుత కారుతో వచ్చి, స్కోడాతో వేగంగా మరియు అవాంతరాలు లేని, సింగిల్-విండో, సింగిల్-టైమ్ ఎక్స్‌ఛేంజ్, కొనుగోలు మరియు డాక్యుమెంటేషన్ అనుభవం వారి ప్రస్తుత కారుకు అత్యధిక విలువను నిర్ధారించవచ్చు అలాగే వారి సరికొత్త స్కోడా. కోసం అనేక కొనుగోలు ప్రయోజనాలు, నిర్వహణ మరియు వారంటీ ప్యాకేజీలను పొందవచ్చు.

వేడుకగా గ్రామ దేవతల పండుగలు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): యలమంచిలి పట్టణ,గ్రామీణంలో గురువారం నాడు గ్రామ దేవతల పండుగలు వైభవంగా జరిగాయి. యలమంచిలి కొత్త యర్రవరంలో పోలిమేరమ్మ తల్లి, పండుగ అలాగే మండలంలో పేట బయ్యవరం గ్రామంలో శ్రీ పట్టాలమ్మవారి పండుగల సందర్భంగా ఆలయాలకు తెల్లవారుజామున నుండే భక్తులు పొటెత్తారు.కొత్త ఎర్రవరం పోలేమేరమ్మ అమ్మవారిని యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి యలమంచిలి నియోజకవర్గ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ దర్శించుకోగా, మండలంలో పేట బయ్యవరం గ్రామ దేవత శ్రీ పట్టాలమ్మవారిని గ్రామ మాజీ వైస్ ఎంపీపీ గొన్నాబత్తుల నాగేశ్వరరావు(శేషు), మాజీ సర్పంచ్ గొంజి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. వైసిపి నాయకులు గొన్నాబత్తుల శివ, మొగల పల్లి పండు,ఊటకూటి శేఖర్,ఎర్ర వాసు,యూత్ కమిటీ సభ్యులు మొగ్గ గోవింద రావు,రాము, శ్రీనివాసరావు, పెద్ద బాబ్జి, అప్పల(శ్రీను, లోవరాజు, గౌరి శంకర్, వెంకేష్, రమణ, మనీష్, గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పండుగ సందర్భంగా ఆలయాల వద్ద పలు అభ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజా దర్బారు కార్యక్రమం

అరకులోయ, (విశాఖ సమాచారమ్): గురువారం ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైర్ పర్సన్ మరియు అరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీమతి పాచి పెంట శాంతకుమారి ఆదేశాల మేరకు హుకుంపేట మండలం కొట్టాపల్లి పంచాయతీ ఆదిమ జాతికి చెందిన గ్రామమైన బొర్ర బంకురు గ్రామములో కాంగ్రెస్ పార్టీ ప్రజా దర్బార్ కార్యక్రమంలో హుకుంపేట మండల మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి సిదరి రాదలక్ష్మి పర్యటనలు భాగంగా ఈ గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు శూన్యము అంగన్వాడి భవనము లేదు పాఠశాల భవనం అసంపూర్తిగా ఉంది. డ్రైనేజ్ గాని మంచినీరు సౌకర్యము లేక ఊట నీరు పోలం నీళ్లు తాగి అనారోగ్యానికి గురి అవుతున్నారు. బిసైపుట్టు నుండి బోరబంకురు రెండు కిలోమీటర్ల రోడ్డు సౌకర్యము లేకపోవడం వలన గర్భిణీ స్త్రీలు అనారోగ్యానికి చెందిన పృద్దులు బయట ప్రపంచానికి రావాలన్నా చాలా దుర్భర స్థితిని అనుభవిస్తున్నామని గ్రామస్తులు ఆవేదన వెలుబుచ్చారు అని గ్రామస్తులు ఆవేదన వెలుబుచ్చుతున్నారు ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులకు స్థానిక ఎమ్మెల్యే గారికి మరియు జిల్లా కలెక్టర్ గారికి విన్నవించుకున్న మా సమస్య పరిష్కరించు లేదు అని గ్రామస్తులు ఆవేదన వెలుబుచ్చుతున్నారు ఇప్పటికైనా ఈ గ్రామంలో మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే గారికి జిల్లా కలెక్టర్ గారికి మరియు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వారికి కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము లేనియెడల గ్రామస్తులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ద్వారా సమస్య పరిష్కారం కొరకు భారీ ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నాము అని ప్రజాప్రతినిధులకు అధికారులకు హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిదరి మంగరాజు, రేగం కమలాకర్ కిల్లో సిద్దు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

నర్సీపట్నం, (విశాఖ సమాచారం): మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కారం కొరకు ఫలా విజయవాడ కార్యక్రమంలో భాగంగా గురువారం నర్సీపట్నం ఆర్టీవో కార్యాలయం వద్ద నర్సీపట్నం మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులు నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీ జనాభా సుమారు 80వేలు పెరిగిందని, కార్మికుల సంఖ్య 80మందికి గాను ఇతర పనులకు పాను పారిశుద్ధ్యం పనులు చేస్తున్న వారు 60 మంది మాత్రమే ఉన్నారన్నారు. జనాభాకు తగ్గట్టుగా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడం వల్ల తీవ్రమైన పనిభారం పెరుగుతుందన్నారు. దీనికి తోడు బిన్స్, పుషర్‌కార్టులు, చీపుర్లు, ఇతర పనిముట్లు సరిపడా ఇవ్వడం లేదని, అలాగే యూనిఫారం, గ్లౌజులు, సబ్బులు, కొబ్బరి నూనెలు వంటివి ఇవ్వలేదన్నారు. పారిశుద్ధ్య పనుల నిమిత్తం లక్షల్లో ఖర్చు పెట్టి కొనుగోలు చేసిన ట్రాక్టర్లు యంత్రాలు, వాహనాలు మరమ్మత్తులకు గురై మూలన పడ్డా వాటిని మరమ్మత్తులు చేపట్టడం లేదన్నారు. క్యాబ్ ఆటోలకు డ్రైవర్లు నియమించకుండా పారిశుద్ధ్య కార్మికులను డ్రైవర్లుగా వాడుకుంటున్నారన్నారు. చేయకపోతే ఉద్యోగం నుండి తొలగిస్తామని శానిటేషన్ ఇన్స్పెక్టర్ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. 2001లో మూడు నెలలు, 2023లో ఏప్రిల్, మే నెలల ఏరియర్స్ చెల్లించాలన్నారు. మున్సిపాలిటీ జనాభాకు తగ్గట్టుగా పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని, పారుగు సేవలలో పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కుపరాల రాజు, బోర్రా శ్రీను, టి.ఆనంద్, వి.రమణ, ఎ.దేముడు పాల్గొన్నారు.

చంద్రయాన్ త్రీ

విజయోపారికి కారణమైన ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రత్యేక అభినందనలు

అనకాపల్లి, (విశాఖ సమాచారం): చంద్రయాన్ 3 విజయంతో యావత్ భారతదేశం గర్వించదగ్గ విజయం అందించిన శాస్త్రవేత్తలకు పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ ప్రపంచమంతా నేడు భారతదేశం వైపు చూస్తోంది అని అన్నారు. ఇటువంటి మనోన్నే విజయాలు ఇస్రో అందుకోవాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. చంద్రుడు దక్షిణ ధ్రువంపై విజయవంతంగా విక్రం ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ విజయవంతం అవడంతో జాబిలిపై అడుగుపెట్టిన నాలుగవ దేశంగా ప్రపంచంలో మనం నముచిత స్థానాన్ని సాధించామని అన్నారు. రష్యా అమెరికా వైనా తర్వాత నేడు మన భారతదేశమన్నారు. ముఖ్యంగా దక్షిణ ధ్రువం వైపు ఏముందో తెలియని చీకటి ప్రదేశం వైపు కాలు పెట్టి అక్కడ మట్టి నుండి రహస్యాలు చేదించబోతుంది. నాసా పరిశోధనల ప్రకారం ఈ విజయంతో అంగారకుడి వైపు మనం అడుగులు వేయడానికి ఇది దోహదపడుతుందని అన్నారు. భవిష్యత్ ప్రయోగాలకు నాంది పలికిన ఘనతను సాధించిన మన శాస్త్రవేత్తల ప్రజ్ఞ అమోఘము అద్వితీయము అన్నారు. సాంకేతిక రంగంలో ఇతర దేశాలకు భారత్ ఏ విధంగానో తీసిపోని విధంగా ఒక చరిత్ర నేడు సృష్టించామని ఇది దేశమంతా ఒక పండుగ లా జరుపుకోవాల నీన అద్భుత క్షణాలు ఇవనీ ఆమె అన్నారు. మరొక్కసారి శాస్త్రవేత్తలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

క్లాసిఫైడ్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610,
7981904385



వరలక్ష్మి దేవి వ్రతం సందర్భంగా జనంతో కిటకిటలాడిన రోడ్లు, షాపింగ్ మాల్స్

అనకాపల్లి, (విశాఖ సమాచారం): శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీదేవి వ్రతం సందర్భంగా అనకాపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్డు బండి గాడి వీధి, కూరగాయల మార్కెట్ ప్రాంతం జనం తో సందడిగా మారింది. గురువారంనుండి పండగ శోభ సంతరించుకుంది. వరలక్ష్మి దేవి వ్రతం సందర్భంగా వస్త్ర దుకాణాలు, బంగారు షాపులు, పూల్ పళ్ళ దుకాణాలతో పాటు వరలక్ష్మి దేవి చిత్రపటాలు విక్రయించే షాపులు మహిళలు తో కిట కిట కిటకిటలాడాయి. మహిళలు అమ్మ వారికి మొక్కులు తీర్చు కునేందుకు బట్టల షాపులలో చీరలు, కొత్త బట్టలు కొనుగోలు చేశారు. అలాగే బంగారం షాపుల్లో శక్తి కొలది వరలక్ష్మి దేవి ముద్రగల బంగారు కానులను, అమ్మవారికి అలంకరించేందుకు అమ్మవారికి ప్రీతిపాత్రమైన మిఠాయిలను కొనుగోలు చేశారు. పెరుగు బజార్ వద్ద వరలక్ష్మీదేవి చిత్రపటాలను మహిళలు పోటీపడి మరి కొనుగోలు చేశారు. పూలు పళ్ళు తో పాటు మామిడి ఆకులు, తామర పువ్వులు, కొబ్బరికాయలు అమ్మకాలు జోరుగా సాగాయి. మెయిన్ రోడ్ లో ప్రయాణం చేయడానికి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ రద్దీ కారణంగా వాహనదారులు , ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. బంగారు ఆభరణాలను వెండి వస్తువులను కొనుగోలు చేశారు. అలాగే బజార్లో పువ్వులు, పళ్ళు, పసుపు కుంకుమల పూజా సామగ్రితో పాటు చిన్న నాలుగు రోడ్లు జంక్షన్ వద్ద ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.

జయహో....ఇస్రో

యలమంచిలి, (విశాఖ సమాచారం): మున్సిపాలిటీలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం నాడు పాఠశాలలో చంద్రయాన్-3 రాకెట్ నమూనా ఆకృతిని ప్రదర్శించారు. జయహో ఇండియా, కంగ్రాట్యులేషన్స్ ఇస్రో..నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.వి హిమబిందు మాట్లాడుతూ ఇస్రో ప్రవేశపెట్టిన చంద్రయాన్ 3 మిషన్ విజయవంతం అవ్వడం మనందరికీ గర్వకారణమన్నారు. భారతదేశం పట్ల ప్రపంచం నగౌరవంగా తలెత్తి చూసిన శుభ సమయం ఇదని పేర్కొన్నారు. ఈ విజయానికి కారణమైన, ఇస్రో - ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ శాస్త్రవేత్తలందరికీ చప్పట్ల రూపంలో అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఇందిర, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు,శిప పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776